www.quicktodaynews.com

# క్విక్ టుడే

QUICK TODAY DAILY

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక

PUBLISHED FROM : TELANGANA ANDHRAPRADESH | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 138 | మంగళవారం, ఫిబ్రవరి 06 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8



### ఖమ్మం నుంచి

## పోటీ చేయండి

**ఢిల్లీ వెళ్లి మరీ సోనియాగాంధీని రిక్వెస్ట్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్ : క్విక్ టుడే :** వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఖమ్మం నుంచి పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీని సీఎం రేవంత్ రెడ్డి కోరినట్లు తెలుస్తోంది. తెలంగాణ నుంచి సోనియా గాంధీ పోటీ చేయాలని కోరుతూ ఇదివరకే టీపీసీసీ తీర్మానం చేసి పంపింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రం నుంచి పోటీ చేయాలని సోనియా గాంధీని స్వయంగా కోరడానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీ వెళ్లారు. హైదరాబాద్ నుంచి సోమవారం ఉదయం జార?ండ్‌లోని రాంచీకి బయలుదేరి వెళ్లిన రేవంత్ రెడ్డి.. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొన్నారు. అక్కడి నుంచి సాయంత్రం ఢిల్లీ చేరుకున్న రేవంత్.. సోనియాగాంధీతో సమావేశమయ్యారు.

మిగతా 3లో...

### వచ్చే ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి

# 400 సీట్లు

- 370సీట్లతో బిజెపి మూడోసారి అధికారం చేపడుతుంది
- విపక్షాలకు అక్కడ కూర్చునే అలవాటు అయ్యింది
- కాంగ్రెస్ బలమైన ప్రతిపక్షంగా వ్యవహరించడంలో విఫలం
- రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంలో ప్రధాని మోడీ విసుర్లు

**న్యూఢిల్లీ,క్విక్ టుడే :** విపక్షాలు చాలాకాలం అటువైపే ఉండాలని సంకల్పం తీసుకున్నాయని, వారి కోరికను భగవంతుడు నెరవేరుస్తాడని భావిస్తున్నానని ప్రధాని మోదీ అన్నారు. దశాబ్దాల తరబడి అధికారంలో ఉన్నందున... అంతే సమయం ప్రతిపక్షంలో ఉండాలని వారు కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా మోదీ లోక్‌సభలో మాట్లాడారు. దేశ ప్రగతి ప్రస్థానాన్ని రాష్ట్రపతి వివరిస్తే.. దానిని కూడా ప్రతిపక్షాలు తప్పుబడు తున్నాయన్నారు. ఎన్నికల తర్వాత వారంతా



ప్రేక్షకుల సీట్లకే పరిమితమవుతారని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో ఓటమి కోసమే వారు తీవ్రంగా కష్టపడుతున్నారని చురకలంటించారు.

మిగతా 3లో...

### జార్ఖండ్‌లో సంకీర్ణ

## సర్కార్ విజయం

**బలం నిరూపించుకున్న చంపయీ సోరెన్ ప్రభుత్వం**

**జార్ఖండ్,ఫిబ్రవరి5:**జార్ఖండ్‌లో చంపయీ సోరెన్ ప్రభుత్వం బలనిరూపించుకుంది. బలపరీక్షలో సీఎం చంపయీ సోరెన్ నేతృత్వంలోని సంకీర్ణ సర్కార్ విజయం సాధిం



చింది. మొత్తం అసెంబ్లీలో 81 మంది ఎమ్మెల్యేలున్నారు. అందులో 47 మంది చంపయీ సోరెన్ ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు.

మిగతా 3లో...

### మనీష్ సిసోడియాకు

## స్వల్ప ఊరట

**వారానికోసారి భార్యను కలిసేందుకు అనుమతి**




**న్యూఢిల్లీ,క్విక్ టుడే :** మద్యం కుంభకోణం కేసులో ఏడాదిగా జైలు శిక్ష అనుభవిస్తున్న దిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోదియాకు కొంత ఉపశమనం లభించింది. అనారోగ్యంతో బాధపడుతున్న తన భార్యను వారానికి ఒకసారి కలిసేందుకు దిల్లీలోని రూస్ అవెన్యూ కోర్టు సోమవారం ఆప్ నేతకు అనుమతినిచ్చింది. తన భార్యను

మిగతా 3లో...

### బిఆర్ఎస్ నేతల బండారం

## బయటపెడతాం

- మాజీ సిఎస్ సోమేశ్ భూబాగోతం కూడా వెల్లడిస్తాం
- కమిషన్ల కోసమే కెసిఆర్ కాళేశ్వరం నిర్మాణం
- బిఆర్ఎస్ నేత విమర్శలపై మండిపడ్డ మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్,క్విక్ టుడే :** అసెంబ్లీలో బీఆర్ఎస్ నేతల బండిరం బయట పడుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు. ధరణి పేరుతో కోట్లు దోచుకున్నారని.. వారం రోజుల్లో మాజీ సీఎస్ సోమేష్ కుమార్ 5 వేల ఎకరాల భూమి భాగోతం బయటకు వస్తుందని తెలిపారు. కమిషన్ల కోసమే మాజీ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... దక్షిణ తెలంగాణను నట్టేట ముంచి.. ప్రస్తుతం ఇక్కడ తాగునీరు లేకుండా కేసీఆర్ చేశారని మండిపడ్డారు. కుర్చీ వేసుకుని ఎస్ఎల్ బీసీ సొరంగం పూర్తి చేస్తామని చెప్పిన కేసీఆర్ ఏనాడూ ఆ ప్రాజెక్టును పట్టించుకోలేదని చెప్పారు. కాళేశ్వరం కంటే ఏడాది ముందు మొదలు పెట్టిన డిండి ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. కమిషన్ల కోసం కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కుంగి పోయిందన్నారు.

మిగతా 3లో...

### మాల్దీవులలో కొనసాగుతున్న

## భారీ ప్రతిష్టంభన

**మరోసారి భారత్‌పై మహమ్మద్ ముయిజ్జు పలు వ్యాఖ్యలు**

**ముయిజ్జు ప్రసంగాన్ని బహిష్కరించిన విపక్షాలు**



**న్యూఢిల్లీ,క్విక్ టుడే :** మాల్దీవులలో భారీ ప్రతిష్టంభన కొన సాగుతుంది. అయితే, భారత వ్యతిరేక వైఖరిని అధ్యక్షు డు మహమ్మద్ ముయిజ్జు కొనసాగిస్తున్నారు. ఇవాళ మాల్దీవుల పార్లమెంటులో తన ప్రసంగం సందర్భంగా మరోసారి భారత్‌పై పలు వ్యాఖ్యలు చేశారు. భారత సైనికులను తరిమికొట్టేందుకే మాల్దీవుల ప్రజలు తనకు ఓటు వేశారని అన్నారు. మాల్దీవుల సార్వభౌమాధి కారంలో జోక్యం చేసుకోవడానికి ఏ దేశాన్ని అనుమతి ంచమని భారత్‌పై విరుచుకుపడ్డారు. మే 10 నాటికి భారత దళాలు మాల్దీవులను విడిచిపెడతాయి.. దీనికి భారతదేశం- మాల్దీవులు అంగీకరించినట్లు ఆయన చెప్పారు.అయితే, మాల్దీవుల అధ్యక్షుడు ముయిజ్జు పార్లమెంట్‌లో ఖాళీ కుర్చీలకు తన ప్రసంగం వినిపించాడు. ముయిజ్జు భారత వ్యతిరేక వైఖరి కారణంగా విపక్షాలు తన ప్రసంగాన్ని బహిష్కరించాయి.

### నేడు తెలంగాణ భవన్‌కు కెసిఆర్

**కృష్ణాబోర్డుకు ప్రాజెక్టుల అప్పగింతపై సమీక్ష**



**హైదరాబాద్,క్విక్ టుడే :** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం తెలంగాణ భవన్‌కు రానున్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత తొలిసారిగా కేసీఆర్ తెలంగాణ భవన్‌కు వస్తున్నారు. ఉదయం 11 గంటలకు కృష్ణా పరివాహక ప్రాంతంలో ఉన్న ఉమ్మడి జిల్లాల నేతలతో బీఆర్ఎస్ అధినేత సమావేశం కానున్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్, ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ముఖ్యనేతలు ఈ సమావేశానికి హాజరుకా నున్నారు.

మిగతా 3లో...

## పదేళ్ల కెసిఆర్ పాలనలో ప్రాజెక్టులను అప్పగించలే

- రెండు నెలల్లోనే కెఆర్ఎంబికి కృష్ణా ప్రాజెక్టుల అప్పగింత
- సిఎం రేవంత్ భాష మర్యాదకరంగా లేదు - మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**హైదరాబాద్,క్విక్ టుడే :** కృష్ణా నదిపై తెలంగాణలో ఉన్న ప్రాజెక్టులను నెల రోజుల్లో కృష్ణా రివర్ బోర్డు మేనేజ్‌మెంట్ కేఆర్ఎంబీకి అప్పగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీలో జరిగిన కేఆర్ఎంబీ రెండో సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ అంశంపై సోమవారం ఆయన తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు కేఆర్ఎంబీ రెండో మీటింగ్ మినట్స్‌లోనే ఉన్నాయన్నారు. తాము నిలదీశాకే ప్రాజెక్టులపై ఢిల్లీకి లేఖ రాశారన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో కృష్ణాపై ప్రాజెక్టులను కేంద్రానికి



అప్పగించలేదని, కేవలం రెండు నెలల పాలనలోనే రేవంత్ సర్కారు ఆ పని చేసిందని విమర్శించారు. తప్పులను కప్పి పుచ్చుకునేందుకే సర్కారు పెద్దలు ఇష్టారాజ్యంగా మాట్లాడు తున్నారని దుయ్యబట్టారు. ఢిల్లీకి ప్రాజెక్టులు అప్పగించి తెలంగాణను అడుక్కునే స్థితికి తీసుకువచ్చారని మండిపడ్డారు. రాజకీయాలు కాదు రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యమన్నారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగేలా వ్యవహరించవద్దని విజ్ఞప్తి చేశారు. ఆదివారం మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి అర్ధ సత్యాలు, అసత్యాలు మితి మీరిన భాష కనిపించా యన్నారు. ఉదయం పద్మ అవార్డుల గ్రహీతల సభలో హుందాగా మాట్లాడాలని చెప్పిన రేవంత్‌రెడ్డి

మిగతా 3లో...

### ఇలాంటి డ్రామాలతో దేశం

## అభివృద్ధి చెందదు

**ఢిల్లీ క్రైం బ్రాంచ్ నోటీసుపై కేజ్రీవాల్ విసుర్లు**



**న్యూఢిల్లీ,క్విక్ టుడే :** క్రైమ్ బ్రాంచ్ నోటీసు విషయంలో అరవింద్ కేజ్రీవాల్ బీజేపీని, కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. తన ఇంటి ముందు 5 గంటల పాటు క్రైం బ్రాంచ్ అధికారులు డ్రామా ఆడేలా చేసింది బీజేపీ.. అతీషి ఇంటి ముందు 5 గంటల పాటు డ్రామా సాగిందని కేజ్రీవాల్ తెలిపారు. క్రైం బ్రాంచ్ అధికారులు తీసుకొచ్చిన నోటీసులో ఎలాంటి ఎఫ్ఐఆర్ ప్రస్తావన లేదని, ఇప్పటికీ నోటీసుకు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చామని తెలిపారు. అయితే ఇలాంటి డ్రామాలు దేశ ప్రగతికి దారితీయవని దుయ్యబట్టారు. ఢిల్లీ పోలీసు అధికారులు రాజకీయ నేతలు ఆడమన్నట్లుగా

మిగతా 3లో...

### డబుల్ బెడ్రూంలల్లో

# మౌలిక వసతులు కల్పించండి



- 74 కుటుంబాలను ఆదుకోవాలని ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి
- తాగునీరు, కరెంట్, డ్రైనేజీ సౌకర్యాలు లేవంటూ వేడుకోలు
- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ మమ్మల్ని ఆదుకోవాలని అర్జీ..

**మేడ్చల్, క్విక్ టుడే :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ స్కీమ్ లబ్ధిదారులకు మేడిపల్లి మండల కార్యాలయం నుండి 74 కుటుంబాలకు పట్టాలు (అలాట్మెంట్ లెటర్స్) ఇచ్చి 8 నెలలు గడిచింది. అయినా ఇప్పటివరకు ప్రభుత్వం గానీ పాలకవర్గం గానీ అధికారులు గానీ డబుల్ బెడ్ రూమ్స్ లలో ఎలాంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయకపోవడం శోచనీయం. ఈ సందర్భంగా సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ కు ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ.. మాకు అప్పటి ప్రభుత్వం, మాజీ మంత్రి, ఇప్పటి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్, ఆర్ డి ఓ, మేడిపల్లి మండల ఎమ్మార్వోల ఆధ్వర్యంలో పట్టాలిచ్చారు గాని అభివృద్ధి మాత్రం మరిచారని, పట్టాలు తీసుకొని వెళ్లి బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్స్ చూడగా అక్కడ కేవలం స్లాపులు, గోడలు తప్ప మరేం లేవని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా గత నెల రోజుల నుంచి ఫ్లాట్స్ లోకి వెళ్లి అందులో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారుల చుట్టూ తిరుగుతూ అర్జీలు పెట్టుకోవడం జరుగుతుందని, ఎక్కడ వెళ్లిన మాకు ఎలాంటి దరి దొరకలేదని, చివరికి జిల్లా కలెక్టర్ గౌతమ్ సార్.. మాకు న్యాయం చేయాలని మౌలిక సదుపాయాలు అంటే కనీస వసతులు తాగునీరు, కరెంటు, డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలు వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.

### బండ కొత్తపల్లి గ్రామాన్ని సందర్శించిన

# స్పెషల్ ఆఫీసర్ డా.ప్రత్యూష





**గుండాల, క్విక్ టుడే,** గుండాల మండలంలోని బండ కోత్తపేల్లి గ్రామాన్ని సందర్శించిన స్పెషల్ అపిసర్ పశువైద్యశాల డా ప్రత్యూష గ్రామంలోని గ్రామ పంచాయతి నర్సరీ అంగన్ వడి సెంటర్ ఎంపీపీఎస్ బండ కొత్తపల్లి పాఠశాలలో లోని మౌలిక సదుపాయాల గురించి తెలుసుకోవడం జరిగింది ప్రదనఉపాధ్యయుడు చెప్పిన సమస్యలు ముఖ్యంగా టాయిలెట్స్ లో రన్నింగ్ వాటర్ పలుమార్లు చేయించినా కూడా కొందరు తెలియని వ్యక్తులు వచ్చి వాటిని ధ్వంసం చేయడం జరుగుతుంది కాబట్టి దానిపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిందిగా కోరిన వెంటనే స్పందించి కారోబార్ మహేందర్ కు దండోరా వేయించి పాఠశాలకు ఎవరు వచ్చినా కేస్ లు అవుతాయని చెప్పడం జరిగింది. అదేవిధంగా టాయిలెట్స్ రన్నింగ్ వాటర్ వెంటనే చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. అందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు శ్రీరంగం నర్సయ్య, బిక్షమయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### నల్గొండ మున్సిపల్ చైర్మన్ గా

# బుర్రి శ్రీనివాస్ రెడ్డి నియామకం



**నల్గొండ, ఫిబ్రవరి 5, క్విక్ టుడే (ప్రతినిధి) :** నల్గొండ మున్సిపల్ చైర్మన్ గా 32వ వార్డు కౌన్సెలర్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి నియామకమయ్యారు. ఆర్అండ్ బీ, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో సోమవారం నల్లగొండ మున్సిపాలిటీలో జరిగిన మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో బుర్రి శ్రీనివాస్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశానికి హాజరైన మెజారిటీ కౌన్సిలర్లు బుర్రి శ్రీనివాస్ రెడ్డిని చైర్మన్ గా ఎన్నుకున్నారు. గత నెల 8న బీఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి పై అవిశ్వాసం నెగ్గడంతో చైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ కోల్పోయిన విషయం విధితమే. సోమవారం జరిగిన మున్సిపల్ సమావేశంలో బుర్రి శ్రీనివాస్ రెడ్డిని చైర్మన్ గా ఎన్నుకోగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కలెక్టర్ హరిచందన దాసరి సమక్షంలో ఇన్చార్జి మున్సిపల్ కమిషనర్, ఆర్డీఓ రవి బుర్రి శ్రీనివాస్ రెడ్డికి నియమాక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుర్రి శ్రీనివాస్ రెడ్డిని మంత్రి, కలెక్టర్, ఇతర అధికారులు, కౌన్సిలర్లు పూలమాలలు, శాలువాతో సత్కరించారు.



### సాహిత్యంలో పరిశోధనలు

# విస్తృతం కావాలి





**నల్లగొండ, ఫిబ్రవరి 5, క్విక్ టుడే (ప్రతినిధి) :** సాహిత్యంలో పరిశోధనలు విస్తృతంగా జరిగినప్పుడే మరింత లోతైన అంశాలను ముందు తరాలకు అందించడానికి వీలవుతుందని ప్రముఖ సాహితీవేత్త జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మేరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు అన్నారు. నల్లగొండలోని టీఎన్జీవో భవన్లో దోరవేటి సమగ్ర సాహిత్యం ఒక అధ్యయనం అనే అంశం పై పరిశోధన చేసి కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి పి హెచ్ డి పట్టా పొందిన సృజన సాహితీ ప్రధాన కార్యదర్శి సాగర్ల సత్తయ్య అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సృజన సాహితీ, ఉనికి సామాజిక సాంస్కృతిక వేదిక, పరిమళ సాహితి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పెరుమాళ్ళ ఆనంద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో దోరవేటి సమగ్ర సాహిత్యంపై డాక్టర్ చింతోజు మల్లికార్జున్, సాగర్ల సత్తయ్య పద్య సాహిత్యం కథలు సాహిత్య వ్యాసాలు అనే అంశంపై డాక్టర్ మండల స్వామి ప్రసంగించారు. పాల్గొన్న వక్తలు సాగర్ల సత్తయ్య సాహిత్య కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు మునాసు వెంకట్, డాక్టర్ తాండూర్ కృష్ణ కౌండిన్య, ఏభూషి నరసింహ, మాదగాని శంకరయ్య, కుకుడాల గోవర్ధన్, బండారు శంకర్, తుల శ్రీనివాస్, గడ్డం శ్రీను, వల్లాల అచ్చయ్య పరంధాం డాక్టర్ మెంతబోయిన సైదులు, వేముల సైదులు, కొన్నె శంకర్ గౌడ్ , బాలకృష్ణ, కన్నెబోయిన విష్ణు,శీలం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

### చేనేతకు బడ్జెట్లో

# 1,200 కోట్లు కేటాయించాలి

**నల్లగొండ .ఫిబ్రవరి 5 (క్విక్ టుడే) :** చేనేత వృత్తి రక్షణ వృత్తిదారుల సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్లో చేనేత రంగానికి 1200 కోట్లు కేటాయించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్ కోరారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయం తర్వాత ప్రధాన వృత్తి అయిన చేనేత రంగం సుదీర్ఘకాలంగా సంక్షోభంతో పోరాడుతూ అవస్థలు పడుతున్నాయని అన్నారు. చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని , ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత మిత్ర పెంచి నగదు బదిలీ ఇవ్వాలని, త్రిఫ్ట్ పండు పథకం, నూతన బీమా పథకాలు కేరళ రాష్ట్రంలో మాదిరిగా సమగ్ర చేనేత పాలసీని రూపొందించాలని కోరారు. చేనేత సహకార సంఘాల్లో, మరియు కార్మికుల దగ్గర నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు



చేసి పని కల్పించాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని మగ్గాలకు అనుబంధ వృత్తులకు జియో టాక్ వేసి సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. నేతన్న బీమా స్కీం లో ఉన్న వయోపరిమితిని తొలగించి అందరికీ వర్తింపజేయాలని, ఈఎస్ఐ హెల్త్ కార్డులు అందించాలని అన్ని రకాల చేనేత రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు. చేనేత కార్మికులకు ఇళ్లస్థలాలు ఇచ్చి వర్క్ షెడ్డు నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కందగట్ల గణేష్, ఉపాధ్యక్షులు కర్నాటి శ్రీరంగం, రాపోలు వెంకన్న, వాలుగొండ మధు, గడ్డం దశరథ ,గంజి నాగరాజు, రాపోలు వెంకటేశం, రుద్ర మారుకొండయ్యా, సూరపల్లి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

### చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే

# కఠిన చర్యలు

### -నల్లగొండ జిల్లా ఎస్పీ చందన దీప్తి



**నల్లగొండ, ఫిబ్రవరి 5, క్విక్ టుడే (ప్రతినిధి) :** పోలీస్ శాఖకు వన్నె తెచ్చే విధంగా పోలీస్ అధికారులు పనిచేయాలని జిల్లా ఎస్పీ చందన దీప్తి ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. సోమవారం వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము

అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# అసెంబ్లీలో ఇక జలయుద్ధం

**- సిద్ధం అవుతున్న అధికార విపక్షాలు**

**- కాంగ్రెస్ సవాళ్లపై ఘాటుగానే స్పందించిన బిఆర్ఎస్ - తగు విధంగా సమాధానం ఇస్తామన్న హరీష్**

**హైదరాబాద్,ఫిబ్రవరి5:** తెలంగాణలో రాజకీయాలు క్రమంగా వెక్కనున్నాయి. అధికార, విపక్షాల మధ్య జల జగడం రాజుకునే అవకాశం ఉంది. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో జలయుద్ధం జరిగేలా ఉంది. సిఎం రేంవత్ రెడ్డి జలదోపిడీపై సవాళ్లు విసిరారు. చర్చకు సిద్ధం అని ప్రకటించారు. ఇందుకుమాజీమంత్రి హరీష్‌రావు కూడా సై అన్నారు. అసెంబ్లీలో కడిగి పారేస్తామని హెచ్చరించారు. మొత్తంమీద ఈ అంశం రానున్న అసెంబ్లీలో వాడీవేడీ చర్చలకు, వాగ్వాదాలకు దారితీసే అవకాశం ఉంది. ఈ క్రమంలో కృష్ణా జలాలపై సై అంటే సై అంటున్నాయి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు. ప్రాజెక్టుల అప్పగింత, నీళ్ల కేటాయింపులపై అసెంబ్లీ వేదికగా బిగ్ ఫైట్‌కు సిద్ధం అయ్యాయి. ఈ రకంగా వచ్చే అసెంబ్లీ వేదికగా తెలంగాణలో మరోసారి జలయుద్ధానికి సిద్ధం అయ్యాయి అధికార, విపక్షాలు. కృష్ణా జలాలపై కాంగ్రెస్–బీఆర్ఎస్ మధ్య వార్ ఆఫ్ వర్డ్స్ జరిగాయి. కేంద్రంతో లాలూచీ పడి ప్రాజెక్టులు అప్పగించారని బీఆర్ఎస్ విమర్శిస్తే.. అందుకు బీజం వేసిందే మీరంటూ.. స్వయంగా సీఎం రేవంతే కౌంటర్ ఇచ్చారు. 60 ఏళ్లలో జరగని అన్యాయం.. తెలంగాణకు పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జరిగింద న్నారు. కేసీఆర్ హయాంలోనే.. ఏపీలో కొత్త ప్రాజెక్టులు వచ్చాయ న్నారు సీఎం రేవంత్. పోతిరెడ్డిపాడు, మచ్చుమర్రి.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ లాంటివి కడుతుంటే కేసీఆర్ ఏం చేశారని ప్రశ్నించారు. కృష్ణా నీళ్లు శ్రీశైలం చేరకముందే.. తోడుకుపోయేలా ఏపీ సీఎం జగన్ ఎత్తులు వేస్తే.. ఇంటికి పిలిచి పంచభక్ష పరమాన్నాలతో భోజనాలు పెట్టారన్నారు రేవంత్. కేసీఆర్ ఇంట్లోనే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ జీవో తయారైందని ఆరోపించారు. ప్రాజెక్టుల అప్పగింతకు, 299 టీఎంసీల వాటాకు కేసీఆర్ అంగీకరించారని.. వీటిపై అసెంబ్లీ వేదికగా చర్చిద్దామని సవాల్ విసిరారు. రేవంత్ సవాల్‌కు స్పందించిన హరీష్‌రావు.. అసెంబ్లీలో దిమ్మతిరిగే సమాధానం ఇస్తామన్నారు. చర్చకు తాము సిద్ధమని.. కాంగ్రెస్ బండారం అసెంబ్లీలోనే బయట పెడతామన్నారు హరీష్. మామ అల్లుళ్లు కలిసి తెలంగాణకు అన్యాయం చేశారని కేసీఆర్, హరీష్‌రావుపై రేవంత్ విమర్శలు చేస్తే.. తెలంగాణకు అన్యాయం చేసే బిల్లు పెట్టిందే.. మీ మామ అంటూ హరీష్ కౌంటర్ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ముందు కృష్ణా జలాల వివాదం తెలంగాణలోని అధికార–విపక్షాల అస్త్రంగా మారింది. తప్పు మీదంటే మీదని ఇప్పటికే మాటల తూటాలు పేలుతున్నాయి. అసెంబ్లీలోనే తేల్చుకుం దాం అంటూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సవాళ్లు చేసుకున్నాయి. ఈ నెల 8 నుంచి జరిగే బ్జడెట్ సమావేశాల్లో.. కృష్ణా నీళ్లపై హాట్ హాట్ డిస్కషన్ జరిగే అవకాశం ఉంది.మరోవైపు కృష్ణా ప్రాజెక్టుల వివాదం, సీఎం రేవంత్ వ్యాఖ్యలపై కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. కృష్ణా ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. కృష్ణా నదీ జలాలపై రేవంత్ సర్కార్ అనుసరిస్తున్న వైఖరిని కేసీఆర్, బీఆర్ఎస్ ముఖ్య నేతలు తప్పుబట్టారు. అలాగే తెలంగాణ కేబినెట్ తీసుకున్న పలు నిర్ణయాలను ఖండించారు.

# పేదల సంక్షేమం లక్ష్యంగా జగన్ పాలన

**- బడుగు,బలహీరవర్గాల అభ్యున్నతికి కృషి - సంక్షేమ పథకాల అమలుతో అన్ని వర్గాలకు లబ్ది**

**- పేదరికం 11.25 శాతం నుంచి 4.1 శాతానికి తగ్గింది - విద్యా రంగంపై రూ.73,417 కోట్లు ఖర్చు**

**- అమ్మఒడి ద్వారా 83 వేల మంది విద్యార్థులకు మేలు - నాడునేడుతో ఆస్పత్రుల్లో మెరుగైన సౌకర్యాలు - ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం**

**అమరావతి,ఫిబ్రవరి5:** జగన్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని.. సామాజిక న్యాయం, సమానత్వం కోసం పని చేస్తోందని శాసనసభను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. నవరత్నాల ద్వారా పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేస్తోంది. సంక్షేమ పథకాల అమలుతో అన్ని వర్గాలు లబ్ది పొందాయన్నారు. పేదరికం 11.25 శాతం నుంచి 4.1 శాతానికి తగ్గిందన్నారు. ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. శాసన మండలి, శాసనసభను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. విద్యా రంగంపై రూ.73,417 కోట్లు ఖర్చు చేశాం. మన బడి, నాడు – నేడు ద్వారా స్కూళ్ల రూపురేఖలు మార్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా సంస్కరణలు తెచ్చాం. పేద పిల్లలకు గ్లోబల్ ఎడ్యుకేషన్ అందిస్తున్నాం. జగనన్న గోరుముద్ద ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నాం. ఇందు కోసం రూ.4,417 కోట్లు ఖర్చు చేశాం. అమ్మఒడి ద్వారా 83 వేల మంది విద్యార్థులకు మేలు జరుగుతుంది. జగనన్న విద్యా కానుక కోసం ఇప్పటివరకూ రూ.3,367 కోట్లు ఖర్చు చేశాం. డిజిటల్ లెర్నింగ్ లో భాగంగా 8, 9 తరగతుల విద్యార్థులకు 9,52925 ట్యాబ్స్ పంపిణీ చేశాం. వచ్చే ఏడాది జూన్ 1 నుంచి ఒకటో తరగతి నుంచి ఐబీ విధానం ప్రవేశ పెడతాం. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడేలా విద్యా బోధన ఉంటుందని గవర్నర్ తెలిపారు.రాష్ట్రంలో 10,132 విలేజ్ హెల్త్ క్లినిక్స్, 1,142 పీహెచ్సీలు, 177 కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ఏర్పాటు చేశాం. నాడు – నేడు ద్వారా ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. ఇప్పటివరకూ 53,126 మంది వైద్య సిబ్బందిని నియమించాం. ఇప్పటివరకూ 1.3 కోట్ల గ్రామీణ రోగులకు ఇంటి వద్దే సేవలందిం చాం. ఆరోగ్య



ఆంధ్రప్రదేశ్ దిశగా జగనన్న ఆరోగ్య సురక్షను అమలు చేస్తున్నాం అని గవర్నర్ అబ్దుల్ నజీర్ తెలిపారు. అలాగే, రైతులు రాష్ట్రానికి వెన్నెముక అని.. రాష్ట్రంలో 10,778 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామని.. 53.53 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద రూ.33 వేల కోట్లు పంపిణీ చేసినట్లు చెప్పారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తున్నామని అన్నారు. రొయ్యల ఉత్పత్తిలో 75 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ ఆక్వా హబ్ ఆఫ్ ఇండియాగా పేరొందిందని గవర్నర్ నజీర్ అన్నారు. 'రూ.50.30 కోట్లతో 35 ఆక్వా ల్యాబ్స్ ఏర్పాటు చేశాం. ఆక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రతీ కుటుంబానికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. దేశంలో మొత్తం చేపల ఉత్పత్తిలో 30 శాతం వాటాతో ఏపీ మొదటి స్థానంలో ఉంది. వేటకు వెళ్లి మత్స్యకారులు చనిపోతే రూ.10 లక్షల పరిహారం ఇస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారత, శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని గవర్నర్ తెలిపారు. 'వైఎస్సార్ ఆసరా ద్వారా 78.84 లక్షల మంది మహిళలకు రూ.25,571 కోట్లు అందించాం. వైఎస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా 6.4 లక్షల మంది గర్భిణీలు, 28.62 లక్షల మంది పిల్లలకు లబ్ది కలుగుతోంది. వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా 66.43 లక్షల మందికి పెన్షన్ అందిస్తున్నాం.' అని చెప్పారు. అలాగే, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని.. ఇప్పటివరకూ 74.01 శాతం పనులు పూర్తైనట్లు చెప్పారు. అవుకు ప్రాజెక్ట్ రెండో టన్నెల్ పూర్తి చేశామని పేర్కొన్నారు. పులిచింతల నిర్వాసితులకు రూ.142 కోట్లు చెల్లించినట్లు వివరించారు. రాష్ట్రంలో ఐటీ, విమానయాన, పర్యాటక రంగంలో వృద్ధి సాధించామని గవర్నర్ తెలిపారు. మరో 30 నెలల్లో భోగాపురం ఎయిర్ పోర్ట్ ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. 'ఐటీ రంగాన్ని ప్రోత్సహించేలా ఐటీ పాలసీ ప్రవేశపెట్టాం. 200 ఎడబ్ల్యూ డేటా సెంటర్ కోసం రూ.14,694 కోట్లు పెట్టుబడి. మధురవాడలో ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ ఏర్పాటు చేశాం. పర్యాటక రంగం అభివృద్ధికి ప్రత్యేక పాలసీ తెచ్చాం. 7,290 మందికి ఉపాధి కల్పించేలా రూ.3,685 కోట్ల పెట్టుబడితో చర్యలు చేపట్టాం.' అని వివరించారు. విజయవాడలో ప్రపంచంలోనే ఎత్తైన అంబేడ్కర్ విగ్రహ ఆవిష్కరణ జరిగిందని.. ఇది అభినందనీయమని గవర్నర్ అన్నారు. 18.8 ఎకరాల్లో 206 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని రూ.404.35 కోట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. దీని ఏర్పాటుపై సీఎం జగన్, రాష్ట్ర అధికార యంత్రాంగాన్ని అభినందిస్తున్నామని అన్నారు. చివరగా.. బాపూజీ మాటలతో గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# గవర్నర్ ప్రసంగాన్ని బహిష్కరించిన టిడిపి

**- ప్రసంగం అంతా తప్పులతడక అంటూ అరోపణలు - అబద్దాలు వినలేక బయటకు వచ్చామని వెల్లడి**

**అమరావతి,ఫిబ్రవరి5:** ఎపిలో గవర్నర్ ప్రసంగాన్ని విపక్ష టిడిపి బహిష్కరించింది. గవర్నర్ ప్రసంగం జరుగుతుండగానే టీడీపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. అబద్దాలు వినలేకపోతున్నా మంటూ టీడీపీ సభ్యులు సమావేశాల నుంచి బయటకు వచ్చేశారు. ఏపీ అసెంబ్లీలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం మొదలైనప్పటి నుంచి పలు అంశాలపై టీడీపీ సభ్యులు అభ్యంతరం తెలుపుతూనే ఉన్నారు. ముందుగా జగనన్న విద్యా దీవెన క్రింద పూర్తి రీయింబర్స్‌మెంట్ ఇచ్చామని గవర్నర్ చెప్పగా.. పూర్తి రీయింబర్స్‌మెంట్ అంతా అబద్ధమంటూ తెలుగుదేశం సభ్యులు నిరసన తెలిపారు. ఏపీ అసెంబ్లీ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభమయ్యాయి. సభ మొదలవగానే ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రసంగించారు. పసుపు కండువాలు వేసుకుని టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీకి వచ్చారు. బయటకు వచ్చిన అనంతరం టీడీపీ సభ్యులు మీడియాతో మాట్లాడారు. ముందుగా తెలుగుదేశం శాసనసభ పక్ష ఉపనేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ.. గవర్నర్ ప్రసంగం తప్పుల తడకగా ఉందని అందుకే సభను బాహీష్కరించి బయటకు వచ్చామన్నారు. గోబెల్స్ ప్రచారంతో 36 పేజీల ప్రసంగాన్ని మసిపూసి మారేడుకాయ చేశారని.. ప్రభుత్వ అబద్దాలు చదవటానికి గవర్నర్ కూడా చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. ఐదేళ్ల ప్రభుత్వ వైఫల్యాలకు గవర్నర్ ప్రసంగం అద్దం పడుతోందని గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు.

తెలుగుదేశం శాసనసభ పక్ష ఉపనేత నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. జగన్ పాదయాత్రలో చెప్పిన అబద్దాలు లాంటివే అసెంబ్లీలో గవర్నర్ చేతా పలికించారన్నారు. అబద్దాలను కూడా నిస్సిగ్గుగా చెప్పటం జగన్మోహన్ రెడ్డికే చెల్లిందన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజల్ని మోసగించటానికి గవర్నర్‌ను కూడా వాడుకోవడం దుర్మార్గమన్నారు. నచ్చిన సమయానికి అసెంబ్లీ నడుపాతం అన్నట్లు 15 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభించారన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా బీఏసీని కూడా బాహీష్కరించామని రామానాయుడు తెలిపారు. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా స్వామ్యాన్ని నవ్వులపాలు చేసేలా గవర్నర్ ప్రసంగాన్ని ముఖ్యమంత్రి తయారు చేయించారని విమర్శించారు.

నాడు – నేడు పులివెందులలో అమలైనట్లు ముఖ్యమంత్రి చూపించగలరా? అని సవాల్ చేస్తున్నానన్నారు. కరవు మండలాల ప్రకటన అవమానంగా భావించి సొంత ప్రాంతానికి ద్రోహం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డని భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గవర్నర్ వ్యవస్థను కూడా దుర్వినియోగం చేశారన్నారు. గవర్నర్‌తో ముఖ్యమంత్రి భయంకరమైన అబద్దాలు చెప్పించారని ఆయన మండిపడ్డారు.

# ఇల్లందు మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం

**తగన బలం లేకపోవడంతో వీగిన తీర్మానం**

**భద్రాద్రి కొత్తగూడెం,ఫిబ్రవరి5:** ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు పై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. ఈ మేరకు ఎన్నికల అధికారి కొత్తగూడెం ఆర్డిఓ శిరీష ప్రకటించారు. దీంతో మున్సిపల్ చైర్మన్ గా డివి తిరిగి కొనసాగనున్నారు. మునిసిపల్ చైర్మన్ డివి పై అవిశ్వాసం కోరుతూ కొందరు కౌన్సిలర్లు వినతితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించిన విషయం తెలిసిందే. ఇల్లందు పురపాలక పాలకవర్గంలో చైర్మన్ తో సహా మొత్తం 24 మంది సభ్యులు ఉన్నారు. కౌన్సిల్ లో తగినంత మంది సభ్యులు లేకపోవడంతో అవిశ్వాసం వీగిపోయింది. ఇప్పటికే మున్సిపల్ చైర్మన్ డివి, నలుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మరో ఇద్దరు మంత్రులకు ఇల్లందు మున్సిపల్ ప్రత్యేక సమావేశం సవాల్ గా తీసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ డివితో సహా బిఆర్ఎస్ నుంచి గెలిచిన 19 మంది సభ్యులకు బిఆర్ఎస్ నాయకురాలు, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ విప్ జారీ చేశారు. ప్రత్యేక సమావేశం నేపథ్యంలో ఇల్లందులో 144 సెక్షన్ విధించారు. ఈ క్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావుపై అవిశ్వాసం పెట్టడం జరిగింది. అవిశ్వాసం నెగ్గే మ్యాజిక్ ఫిగర్ లేకపోవడంతో అవిశ్వాసం వీగింది. అవిశ్వాసం వీగినట్లు ప్రిసైడింగ్ అధికారి ఆర్డీవో శిరీష ప్రకటించారు. దీంతో దమ్మాలపాటి తిరిగి చైర్మన్‌గా కొనసాగనున్నారు. కొద్ది రోజుల క్రితం మునిసిపల్ చైర్మన్ దమ్మాలపాటిపై అవిశ్వాసం కోరుతూ కొందరు కౌన్సిలర్లు వినతిపత్రం సమర్పించడంతో జిల్లా కలెక్టర్ అవిశ్వాస తీర్మానానికి ఆదేశాలు జారీ చేశారు. అయితే ఇల్లందు పురపాలకంలో చైర్మన్ సహా 24 మంది కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో కోరం ప్రకారం 17 మంది సభ్యులు హాజరవ్వాలి. ఒక్కరు తగ్గినా అవిశ్వాసం వీగుతుంది. కాగా.. అవిశ్వాస తీర్మాన సమావేశానికి 15 మంది మాత్రమే బీఆర్ఎస్ సభ్యులు ఉండటంతో అవిశ్వాసం వీగిపోయింది. అవిశ్వాస తీర్మానానికి ముందు.. పెద్ద రచ్చే జరిగింది. మున్సిపల్ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆందోళన నిర్వహించారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తమ కౌన్సిలర్లను బలవంతంగా తీసుకెళ్లారంటూ మాజీ ఎమ్మెల్యే హరిప్రియ ఆందోళనకు దిగారు. అవిశ్వాస తీర్మానం ఓటింగ్ ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలన్నారు. అధికార బలంతో తమ పార్టీ కౌన్సిలర్స్‌ని కిడ్నాప్ చేశారని.. అవిశ్వాస పరీక్షకు మరో తేదీని ప్రకటించాలంటూ ఆందోళన నిర్వహించారు. బీఆర్ఎస్ కౌన్సిలర్స్ 15 మంది ఉండటంతో అధికారులు ఆ పార్టీకి అరగంట సమయం ఇచ్చారు. అయినా కూడా వారు రాలేదు. దీంతో అవిశ్వాసం వీగిపోయింది. భద్రాద్రి కొత్తగూడెం జల్లా ఇల్లందుమున్సిపల్ ఆఫీస్ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం కోసం పాలకవర్గం ప్రత్యేకంగా సమావేశమైంది. చైర్మన్ దుమ్మాలపాటి వెంకటేశ్వరారావుపై ప్రవేశపెట్టిన అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేయడానికి 17 మంది కౌన్సిలర్లు అక్కడికి చేరుకున్నారు.

(మొదటి పేజీ తరువాయి)

## వచ్చే ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమికి

వంద రోజుల్లో మూడోసారి ఎన్డీయే అధికారంలోకి రాబోతోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎన్డీయే తిరిగి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అబ్ కీ బార్ మోదీ సర్కార్ అని ఖర్గే కూడా అంటున్నారని నవ్వుతూ చెప్పారు. బీజేపీకి 370కి పైగా సీట్లు వస్తాయని, ఎన్డీయేకు 400కు పైనే సీట్లు వస్తాయన్నారు.ప్రతిపక్షాలు ఈసారి కూడా ప్రతిపక్షంలోనే ఉంటారని ప్రధాని తెగేసి చెప్పారు. ప్రతిపక్షంలో ఉండటం కాంగ్రెస్ నేతలకు అలవాటైందని విమర్శించారు. కాంగ్రెస్ మళ్లీ ఒకే ప్రాడెక్ట్‌ను మళ్లీ లాంచ్ చేసే ప్రయత్నం చేస్తోందని పరోక్షంగా రాహుల్ గాంధీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. విఫల ప్రాడెక్ట్‌ను ఎన్ని సార్లు లాంచ్ చేస్తారని ప్రశ్నించారు. కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ పరాకాష్ట అని విమర్శించారు. ఇతర విపక్ష పార్టీలను కాంగ్రెస్ ఎదగనీయలేదని, పార్లమెంటును, విపక్షాన్ని, దేశాన్ని పతనావస్థకి తీసుకెళ్లారని అన్నారు. దేశానికి బలమైన విపక్షం అవసరమన్నారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని చూడండి. ఖర్గే సభ నుంచి వెళ్లిపోయారు. గులాం నబీ ఆజాద్ పార్టీని వదలి వెళ్లారఅని సూటిగా విమర్శించారు. ప్రతిపక్ష కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మహిళలు, యువత, పేదలు, రైతులపైనే దేశాభివృద్ధి ఆధారపడి ఉంది. మైనారిటీల పేరిట ఎంతకాలం రాజకీయాలు చేస్తారు. ఎన్నికలను ఎలా ఎదుర్కోవాలో తెలియని స్థితిలో విపక్షాలు ఉన్నాయి. వారి తీరుపై దేశ ప్రజలు తీవ్ర నిరాశతో ఉన్నారు. దేశంలో ఒక మంచి విపక్షం ఉండాల్సిన అవసరం ఉంది. కానీ, ఆ పాత్రను పోషించడంలో కాంగ్రెస్ విఫలమైంది. వారసత్వమే కాంగ్రెస్ దుకాణం మూసివేతకు కారణమవుతోంది. దానికి మల్లికార్జున ఖర్గే, ఆజాద్ బాధితులయ్యారు అని విమర్శించారు. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు, హోం మంత్రి అమిత్‌షాకు సొంత పార్టీలేమీ లేవని వ్యాఖ్యానించారు. భారతీయుల శక్తి సామర్థ్యాలపై కాంగ్రెస్‌కు ఎప్పుడూ నమ్మకం లేదని ప్రధాని ఆరోపించారు. ప్రధానిగా నెహ్రూ తన తొలి ప్రసంగంలోనే విదేశీయులతో పోలుస్తూ భారతీయులకు నైపుణ్యం లేదన్నారు. అప్పుడే ఆయన మన శక్తిపై విశ్వాసం వ్యక్తం చేయలేదు. నెమ్మదిగా, సోమరుల్లా పని చేస్తారని అన్నారు. ఇందిరాగాంధీ కూడా నెహ్రూ కంటే తక్కువేమీ కాదు. మనకి ఆత్మన్యూనత ఎక్కువని ఆమె చిన్నచూపు చూశారు. వారిద్దరికీ భారతీయుల శక్తిపై నమ్మకం ఉండేది కాదు.

## ఖమ్మం నుంచి పోటీ చేయండి..

ఈ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఖమ్మం నుంచి పోటీ చేయండి.. ఢిల్లీ వెళ్లి మరీ సోనియాగాంధీని రిక్వెస్ట్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఖమ్మం నుంచి పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీని సీఎం రేవంత్ రెడ్డి కోరినట్లు తెలుస్తోంది. తెలంగాణ నుంచి సోనియా గాంధీ పోటీ చేయాలని కోరుతూ ఇదివరకే టీపీసీసీ తీర్మానం చేసి పంపింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రం నుంచి పోటీ చేయాలని సోనియా గాంధీని స్వయంగా కోరడానికి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీ వెళ్లారు. హైదరాబాద్ నుంచి సోమవారం ఉదయం జార?ండ్‌లోని రాంచీకి బయలుదేరి వెళ్లిన రేవంత్ రెడ్డి.. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రలో పాల్గొన్నారు. అక్కడి నుంచి సాయంత్రం ఢిల్లీ చేరుకున్న రేవంత్.. సోనియాగాంధీతో సమావేశమయ్యారు. ఈ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## జార్ఖండ్‌లో సంకీర్ణ

29 మంది వ్యతిరేకంగా ఓటేశారు. ఈ విశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన తర్వాత సీఎం చంపయీ సోరెన్, మాజీ సీఎం హేమంత్ సోరెన్ బీజేపీపై విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు బీజేపీ యత్నించిందని సీఎం చంపయీ సోరెన్ అన్నారు. హేమంత్ సోరెన్‌పై తప్పుడు కేసు పెట్టారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. తాను హేమంత్ కు పార్ట్–2 అని చంపయీ తనను తాను వర్ణయించుకున్నారు.భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో మాజీ సీఎం సీఎం హేమంత్ సోరెన్ ఈడీ కస్టడీలో ఉన్నారు. ఆయన బల నిరూపణ పరీక్షలో పాల్గొనేందుకు కోర్టు అనుమతించింది.

## మనీష్ సిసోడియాకు స్వల్ప ఊరట

వారానికోసారి కలిసేందుకు కస్టడీ పెరోల్‌కు అనుమతించాలని ఆయన అభ్యర్థించగా కోర్టు అందుకు అంగీకరించింది. న్యాయమూర్తి ఎంకే నాగ్‌పాల్ ఫిబ్రవరి 2న దరఖాస్తుపై ఈడీకి నోటీసు జారీ చేస్తూ, మొదటి దరఖాస్తు తన రెగ్యులర్ బెయిల్ కోసం, రెండవది అనారోగ్యంతో ఉన్న భార్యను వారానికి రెండు రోజులు కలిసేందుకు కస్టడీ పెరోల్ కోసం అని పేర్కొన్నారు. గత ఏడాది ఫిబ్రవరి 26న మనీష్ సిసోడియాను సీబీఐ అరెస్టు చేసింది. మార్చి 9న ఈడీ అరెస్టు చేసింది. నిందితుడు మనీష్ సిసోడియా కార్యకలాపాల వల్ల దాదాపు రూ.622 కోట్ల కుంభకోణం జరిగిందని ఈడీ ఆరోపించింది. ఆయన ముందస్తు బెయిల్ దరఖాస్తులను హైకోర్టు, ట్రయల్ కోర్టు గత ఏడాది మే 30న తిరస్కరించాయి.

## నేడు తెలంగాణ

కృష్ణా బేసిన్‌లో ఉన్న ఉమ్మడి ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడంపై భవిష్యత్ కార్యచరణపై చర్చించనున్నారు. అసెంబ్లీ సమావేశాలు, క్యాబినెట్‌లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలపై బీఆర్ఎస్ నేతలు చర్చ జరుపనున్నారు. అలాగే అసెంబ్లీ సమావేశాల తర్వాత నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభకు సంబంధించి రేపటి సమావేశంలో గులాబీ నేతలు చర్చించనున్నారు.

## పదేళ్ల కెసిఆర్ పాలనలో ప్రాజెక్టులను అప్పగించలే

మధ్యాహ్నానికి మాట మార్చారని, నీచమైన భాషతో కేసిఆర్‌ను దూషించారన్నారు. ప్రాజెక్టులు అప్పగించేది లేదని సీఎం అబద్దాలు మాట్లాడుతు న్నారన్నారు. ఇక నుంచి ప్రాజెక్టులపైకి వెళ్లాలంటే సీఆర్పీఎఫ్ అనుమతి తప్పనిసరన్నారు. ప్రాజెక్టుల అప్పగింత వల్ల ఏపీ లాభం జరుగుతుందని పత్రికలో వచ్చినా ఈ ముఖ్యమంత్రి నుంచి ఉలుకు పలుకు లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. కృష్ణా ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. సీఎం రేవంత్ నీచమైన పద్దతిలో కేసీఆర్ పై వ్యక్తిగత దూషణలు చేశారని మండిపడ్డారు. రేవంత్ భాష, ధోరణి చూసి ప్రజలు అసహ్యంచుకుంటున్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి మీడియా సమావేశంలో వితండవాదం తప్ప మరేమి లేదన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఢిల్లీలో కేఆర్ఎంబీ సమావేశం జరిగిందని.. నెల రోజుల్లోపు 15 అవుట్‌లెట్స్‌ను కేఆర్ఎంబీకి అప్పగిస్తామని మినిట్స్‌లో చెప్పారని హరీష్ రావు అన్నారు. ప్రాజెక్టులు అప్పగించింది నిజం కాకుంటే ఎందుకు ఖండించలేదని హరీష్ ప్రశ్నించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులు అప్పగించేది లేదంటూ రంకెలేస్తోందన్నారు. అబద్దాల పునాదుల మీద ప్రభుత్వాలను నడపడం సరికాదన్నారు.

## ఇలాంటి డ్రామాలతో దేశం

ఆడుతున్నారని.. ఇది వారికెంతో అవమానకరమన్నారు.ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మంత్రి అతిషికి ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. బీజేపీపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తీవ్ర విమర్శలు గుప్పించింది. ఆప్ ఎమ్మెల్యేలను బీజేపీ ప్రలోభాలకు గురిచేస్తోం దన్న ఆరోపణలపై శనివారం కేజ్రీవాల్‌కు నోటీసులు జారీ చేసింది ఢిల్లీ క్రైం బ్రాంచ్ పోలీసులు.. నిన్న ఆప్ మంత్రి అతిషీ నివాసా నికి వెళ్లి నోటీసులు అందజేశారు.గోవాలో ప్రభుత్వాన్ని బద్దలు కొట్టి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తున్న నేతలు !

మరోమారు ఎన్నికలకు వెళుతున్నాం. ఐదేళ్లకోసారి ఎన్నికలు జరుగుతున్నాయి. కొత్త పాలకులు వస్తున్నారు. కానీ పాలనలో మాత్రం మార్పు కానరావడం లేదు. యథారాజా ..తథా ప్రజా అన్నచందంగా కేంద్రం బాటలోనే రాష్ట్రాలు నడుస్తున్నాయి. ఎంత వెనకేసుకుందామా అన్నదే అందిర లక్ష్యం అయ్యింది. రాజ్యాంగ స్ఫూర్తికి విగాతం కలిగేలా పాలకులు వ్యవహరిస్తున్నారు. ఇలా ఎన్నిసార్లు ఎన్నికలు వచ్చినా పాలకుల్లో చిత్తశుద్ది లేని కారణంగా ప్రజల జీవన విధానంలో మార్పులు రావడం లేదు. నిరుద్యోం తీరడం లేదు. నిజానికి భారత రాజ్యాంగం ఈ దేశ ప్రజలందరినీ సమస్కంధులుగా, సమాన వాటాదారులుగా ప్రకటించింది. అయినప్పటికీ ఇంకా ఇన్ని కోట్లమంది ప్రజలు నిస్సహాయులుగా నిరుపేదలుగా మిగిలి పోవడానికి కారణం ఏమిటి? ఇది రాజ్యాంగం లోపమా.. లేక నాయకుల లోపమా అన్నది చర్చించాలి. భారత రాజ్యాంగాన్ని మార్చాలన్న ప్రతిపాదనలపై రాజకీయా పార్టీల నేతలు చర్చించాలి. ఎక్కడ వైఫల్యం చెందుతున్నామో గుర్తించాలి. రాజ్యాంగ ఇంతకాలం కేవలం రాజకీయనాయకుల అవసరాలను మాత్రమే తీర్చింది. పెత్తందారీలకు మాత్రమే మేలు చేసింది. బడాబాబులను మరింత పెద్దవారుగా ఎదగడానికి దోహదపడింది. సామాన్యులు సామాన్యులగానే ఉండి పోయారు. విద్య,ఉద్యోగం,వైద్యం వంటి వాటిల్లో ఖచ్చితమైన హామీని పొందలేకపోయారు. ఇవన్నీ చర్చించాల్సిన సమయం ఇప్పుడు వచ్చింది. రాజ్యంగం లో ఉన్న అంశాలను చర్చించాలి. ఎక్కడ మనం విఫలం అయ్యామో చర్చించాలి. కారకులు ఎవరో తేల్చాలి. రాజ్యాంగం అంటూ మార్చాల్సి వస్తే రాజకీయ నాయకుల పెత్తనం లేకుండా ఉండేలా చూసుకోవాలి. రాజ్యాంగం అంటే శిలాశాసనంగా ఉండాలి. దానిని కాదని పక్కకు తొలగితే ఉరివేసే విధంగా శిక్షలు ఉండాలి. భయం ఉంటే తప్ప ప్రజలకు న్యాయం జరగదు. నిజానికి రాజ్యాంగాన్ని ప్రజలకు అనుగుణంగా మార్చాల్సిన అవసరంపై చర్చచేయాలి. కేవలం కొన్ని చట్టాలను మార్చడం వల్ల లాభం లేదు. రాజకీయ నాయకుల అభీష్టం మేరకు కాకుండా ప్రజల ఆలోచనలకు అనుగుణంగా, సమాజాంలో అసవరాలకు అనుగుణంగా..మారిన ప్రపంచగతికి అనుగుణంగా మన రాజ్యాంగంలో మార్పులపై చర్చించాల్సి ఉంది. ఒకే వ్యక్తి జీవిత పర్యంతం పదవులను పట్టుకుని వేలాడే పద్దతి పోవాలి. రిజర్వేషన్లు ఒకే కుటుంబంలో జీవితాంతం అనుభవించే దశ పోవాలి. 130 కోట్ల మందికి అనుగుణంగా రాజ్యాంగం మారాలి. అంతరికీ సమాన ఫలాలు దక్కేలా చట్టాలు ఉండాలి. రిజర్వేషన్ల ఫలాలు అన్ని కుటుంబాలకు వరుసగా అందాలంటే ఒక్కో కుటుంబానికి గరిష్టంగా రెండు పర్యాయాలు మాత్రమే దక్కాలి. రాజకీయంగా కూడా రిజర్వేషన్లు రావాలి. సర్పంచ్ మొదలు ఎంపిలు, ఎమ్మెల్యేల వరకు ఒక వ్యక్తి రెండు పర్యాయాలకు మించి పదవిలో ఉండకుండా.. అమెరికా తరహాలో రిజర్వేషన్లు ఉండాలి.

అప్పుడు ప్రజలకు మరిన్ని అవకాశాలు వస్తాయి. మేధావుల సమక్షంలో ప్రజల అభీష్టం మేరకు మార్పులు,చేర్పులపై క్షేత్రస్థాయిలో చర్చించాలి. ప్రజల నుంచి సూచనలు స్వీకరించాలి. ప్రస్తు రాజ్యాంగం మూలాలను విడవకుండా పటిష్ట రాజ్యాంగాన్ని పునర్ రచించుకునేందుకు సిద్దపడాలి. అలా చేయడం ద్వారా ప్రజలకు రాజ్యాంగ రక్షణ దక్కగలదు. నిరంతరా యంగా రాజకీయ నేతలు పదవులు పట్టుకుని వేలాడడం వల్లనే రాజ్యాంగం అపహాస్యం అవుతోంది. పేదలకు రక్షణ కల్పించలేకపోతున్నది. రాజకీయ నాయకులు తమకు అనుకూలంగా పాలన చేస్తున్నారు. తాము చెప్పిందే రాజ్యాంగం అన్నరీతిలో సాగుతున్నారు. అందరికీ సమాన స్థాయిలో నాణ్యమైన విద్య, వైద్యం, ఉద్యోగ,ఉపాధి అవకాశాలను అందివ్వలేకపోవడం వల్ల రాజ్యాంగం అపహాస్యం అవుతోంది. ఇది రాజకీయ నాయకుల కురుచ బుద్ది వల్ల, స్వార్థం వల్ల, అధికార యావ వల్ల అని తేలింది.అందుకు కారణం రాజకీయాలే అని విద్యావేత్తలు, ఆర్థిక నిపుణులు, సామాజిక శాస్త్రవేత్తలు ఇప్పుడు ఆందోళన చెబుతున్నారు. స్వాతంత్ర్య స్ఫూర్తి కొరవడింది. అంబేడ్కర్ పేరు చెప్పి విగ్రహాలు పెట్టి ఆ మహానుభావుడి స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నారు. దరికంపై విజయం సాధించ గలిగే చర్యలు జరగడంలేదు. నిర్ణయాలు ఉండడం లేదు. ప్రజలందరికీ నాణ్యమైన విద్యను అందించలేని జాతీయ విద్యావిధానం అవసరమా అన్నది చర్చించాలి. ఉద్యోగాలు కల్పించలేని చదువులు అవసరమా అన్నది చర్చించాలి. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన దగ్గర్నుంచీ లెక్కలేసుకుంటే ప్రజలకన్నా వ్యాపారులు, కార్పోరేట్లు, రాజకీయ నేతలే బాగు పడ్డారు. వారికోసం ప్రజల జీవితాలను పణంగా పెడుతూ వస్తున్నారు. ఓట్లను కొల్లగొట్టి అధికారం చెలాయిస్తున్నారు. నీతి వాక్యాలు ప్రవచిస్తున్న రాజకీయ నాయకులు అంతా ఇందుకు అతీతం కాదు. రాజ్యాంగం పటిష్టంగా ఉండి..రాజకీయ నాయకుల పెత్తనం లేకుంటే ఇలా అనర్థాలు జరిగేవా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. పాలకులు అంటే పన్నులు వేయడం..తాము అనుకున్న పనులు చేసుకోవడం... దర్జాగా ఎసి గదుల్లో సుఖాలు అనుభవించడం.. ప్రత్యేక విమానాల్లో విహారాలు చేయడం వంటివన్నీ ప్రజల జీవితాలను పణంగా పెట్టి చేయాల్సిన ఆగత్యం ఉందా అన్నది ఆలోచనచేయాలి. గత కొన్నేళ్లు పార్లమెంట్ సమావేశాలు సరిగా సాగడం లేదు. ధరల పెరుగుదల, నిరుద్యోగం,మద్దతు ధరలు,రైతుల సమస్యలు, కరోనా సమస్యల గురించి చర్చ చేయాల్సి ఉన్నా చేయడం లేదు. మన రాజ్యాంగం పటిష్టంగా ఉన్నా వీటిపై చర్చ జరగక పోవడానికి గల కారాణాలు ఏమిటన్నది ముందు చర్చించాలి. అంటే రాజకీయపెత్తనమే దీనికి కారణమని అర్థం అవుతోంది. ఇలా జరగడం అసవరమా అన్నది ముందుగా ఆలోచనచేయాలి. ఇందుకు గల కారాణాలను చర్చించడంలో తప్పులేదు.

# మోడీ ఛరిష్మాకు సవాల్‌గా ఎన్నికలు

## పలు రాష్ట్రాల్లో మళ్లీ విజయంపై వ్యూహాలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5:** రాబోయే పార్లమెంట్ ఎన్నికలు ఒక రాజకీయ పార్టీగా బిజెపి భవిష్యత్‌కు కీలకం కానున్నాయి. అంతేగగాకుండా మోడీ ఛరిష్మాకు కూడా పరీక్ష అవుతుంది. భవిష్యత్ రాజకీయ మార్పులకు కారణభూతం కానుంది. అందుకే ఈ ఎన్నికలను బిజెపి ప్రతిష్టాత్మకంగా తీసుకుని పోరాడుతోంది. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న ఇప్పటికన్నా ఎక్కువ సీట్లు తెచ్చుకోవడం ఆ పార్టీకి అత్యవసరం. ముఖ్యంగా దేశంలోకెల్లా జనాభాలో, నియోజకవర్గాలలో పెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్ ఫలితాలు నిర్ణయాత్మకం కానున్నాయి. ఎటువంటి ప్రతికూల ఫలితాలు వెలువడినా ప్రధాని నరేంద్ర మోడీ పట్ల ప్రజాదరణ తగ్గిపోతుందనే సంకేతం వెలువడటం ఖాయం. 24 లోక్‌సభ ఎన్నికలపై అధికార, విపక్షాలు పట్టుదలగా పోరాడే అవకాశం ఉంది. మోడీ పాలనపై ఈ ఎన్నికలు ప్రభావం చూపే అవకాశం ఉంది. రాష్ట్రాల్లో బిజెపిలో అంతర్గతంగా కుమ్ములాటలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి. వాటి ఫలితంగా పొరపాటున కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా జాతీయ స్థాయిలో బిజెపికి ఇక దెబ్బపడనుంది. ఇండియా కూటమిలో లుకలుకలతో మరింతగా కాంగ్రెస్ దృష్టి సారించే అవకాశం ఉంది. ఈ ఎన్నికలు కీలకం కావడంతోనే గత ఆరు నెలలుగా ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారం వ్యూహంతోనే ఆయా రాష్ట్రాల్లో వివిధ అభివృద్ధి ప్రాజెక్ట్‌ల పేరుతో పర్యటనలు చేస్తున్నారు. రాజకీయంగా ఈ ఎన్నికలు మరో రెండు అంశాలపై ప్రభావితం చేయనున్నాయి. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మినహా బిజెపికి ప్రజాకర్షణ గల బలమైన నాయకులు మరే రాష్ట్రంలో లేరు. సొంత బలంపై తమ అభ్యర్థులను గెలిపించుకోవడం బిజెపికి చాలా కీలకం కానున్నది. అప్పట్లో మిత్రపక్షంగా ఉన్న శివసేన ఇప్పుడు ప్రత్యర్థి శిబిరంలో ఉంది. చీలిపోయింది కూడా. దీంతో మహారాష్ట్రలో అధికారంలో ఉన్నా...అక్కడ ఎలాంటి ప్రభావం చూపుతుందన్నది చర్చగా ఉంది. మరో పెద్ద రాష్ట్రమైన తమిళనాడులో మిత్రపక్షం అన్నాడిఎంకె అధికారాన్ని కోల్పోయి, డిఎంకె మంచి ఆధిక్యతతో ఉంది. చివరకు కేంద్రంలో ఎవ్వరు అధికారంలో ఉంటే వారికి మద్దతు ఇస్తూ వస్తున్న ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ సహితం ఇప్పుడు స్వతంత్ర వైఖరి అవలంబించించే అవకాశాలు కనిపిస్తున్నాయి. గోవాలో మనోహర్ పారికర్ మరణం తర్వాత బిజెపికి బలమైన నాయకత్వం లేకుండా పోయింది. పంజాబ్‌లో ఎప్పుడూ బిజెపి బలమైన రాజకీయ పక్షం కాదు. సుదీర్ఘ కాలం అకాలీదళ్ తో పొత్తు ఉండడంతో పట్టణ ప్రాంతాలలో కొన్ని సీట్లు గెల్చుకొంటూ వస్తున్నది. ముఖ్యంగా ఉత్తరాఖండ్, మణిపూర్, గోవా, పంజాబ్ లలో కాంగ్రెస్ ఏమాత్రం కోలుకున్నా జాతీయ స్థాయిలో బిజెపి వ్యతిరేక కూటమికి నాయకత్వం వహించే అవకాశం కలిగిస్తుంది. తద్వారా బిజెపికి పెద్ద సవాల్ విసరగల సామర్ధ్యాన్ని ఆ



పార్టీ పెంచుకొనే అవకాశం ఉంది.

# విద్యార్థినుల ఆత్మహత్యపై అనుమానాలు

## - మృతదేహాలపై గాయాల మరకలు

## - హాస్టల్ ఎదుట బంజదువుల ఆందోళన - వార్డెన్ సహా పలువురి అరెస్ట్

**భువనగిరి,ఫిబ్రవరి5:** భువనగిరి జిల్లా కేంద్రంలోని హాస్టల్ వసతి గృహంలో ఇద్దరు విద్యార్థినుల భవ్య (15), వైష్ణవి (15)ల ఆత్మహత్యపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతదేహాలపై గాయాలు, పంటిగాట్లు ఉన్నట్లు ఇరువురి బాలికల కుటుంబ సభ్యులు తెలిపారు. బాలికల హాస్టల్ లోకి వచ్చిన కొందరు ఆటో డ్రైవర్లు బాలికలతో అసభ్యంగా ప్రవర్తించినట్లు తమకు తెలిసిందని వారు ఆరోపిస్తున్నారు. తమ పిల్లలను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. సూసైడ్ నోట్ పైనా వారు అనుమానాలు వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలంటూ హాస్టల్ ఎదుట ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా.. పోలీసులు అక్కడకు వెళ్లి ఆందోళనకారులకు సద్దిచెప్పారు. మరోవైపు, ఈ కేసులో వార్డెన్ శైలజతో పాటు వంట మనుషులు, పీఈటీ, ట్యూషన్ టీచర్, ఓ ఆటో డ్రైవర్ పై పోలీసులు కేసు నమోదు చేసి వారిని విచారిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో శనివారం రాత్రి ఇద్దరు పదో తరగతి విద్యార్థినులు హాస్టల్ గదిలో ఫ్యానుకు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. హైదరాబాద్ లోని హబ్సిగూడకు చెందిన భవ్య (15), వైష్ణవి (15) హాస్టల్ లో ఉంటూ పట్టణంలోని రెడ్డివాడ బాలికోన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. రోజూ మాదిరిగానే శనివారం స్కూలుకు వెళ్లిన విద్యార్థినులు సాయంత్రం హాస్టల్ కు వచ్చారు. తర్వాత వసతి గృహంలో నిర్వహించే ట్యూషన్ కు హాజరు కాలేదు. టీచర్ పిలిచినా.. తాము రాత్రి భోజనం చేసి వస్తామని చెప్పి గదిలోనే ఉండిపోయారు. భోజనానికి కూడా రాకపోవడంతో ఓ విద్యార్థిని వారి గది వద్దకు వెళ్లి చూడగా.. ఇద్దరు విద్యార్థినులు రెండు ఫ్యాన్లకు ఉరి వేసుకుని కనిపించారు. ఈ విషయాన్ని సిబ్బందికి తెలియజేయగా.. వారు వెంటనే అంబులెన్సును రప్పించి ఇద్దరినీ జిల్లా కేంద్రా సుపత్రికి తరలించారు. విద్యార్థినులను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. సంఘటనా స్థలంలో ఓ సూసైడ్ నోట్ స్వాధీనం చేసుకున్నారు. స్నేహితులైన ఇద్దరు బాలికలు తమను వేధింపులకు గురి చేశారంటూ కొందరు 7వ తరగతి విద్యార్థినులు పీఈటీకి ఫిర్యాదు చేశారు. ఆమె వసతి గృహం వా÷-డ్గ÷న్ శైలజకు సమాచారం ఇవ్వగా.. ఆమె ఇద్దరినీ పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ విషయాన్ని బాలికల తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీంతో తమపై ఫిర్యాదు చేశారనే మనస్తాపంతో, అవమానంగా భావించిన ఇద్దరు బాలికలు ఆత్మహత్యకు పాల్పడ్డారని పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది. ఘటనా స్థలంలో పోలీసులకు ఓ సూసైడ్ నోట్ లభ్యమైంది. 'మేము వెళ్లిపోతున్నం దుకు అందరూ మమ్మల్ని క్షమించండి. మేం తప్పు చేయకపోయినా అందరూ మమ్మల్ని మాటలు అంటుంటే వాటిని తీసుకోలేకపోతున్నాం. మమ్మల్ని శైలజ మేడం తప్ప ఎవ్వరూ నమ్మడం లేదు. మా బాధ ఎవరికీ చెప్పుకోలేక ఇలా వెళ్లిపోతున్నాం. మా ఇద్దరినీ ఒకే చోట సమాధి చెయ్యండి.' అని సూసైడ్ నోట్ లో రాసి ఉంది. అయితే, తమ పిల్లలది ఆత్మహత్య కాదని.. హత్య అని విచారించి తమకు న్యాయం చేయాలని విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు.

# రిజిస్ట్రేషన్లలో టీఎస్ బదులు టీజి

## - మార్గదర్శకాలు రూపొందిస్తున్న రవాణాశాఖ

## - పాత నంబర్లు యధావిధిగా ఉంటామంటున్న అధికారులు

**హైదరాబాద్,ఫిబ్రవరి5:** తెలంగాణ మంత్రిమండలి సమావేశంలో తెలంగాణకు సంబంధించి వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లలో రాష్ట్రం పేరును టీఎస్‌కు బదులుగా టీజీగా మార్చాలని నిర్ణయించచింది. దీంతో వాహనాల నంబర్ ప్లేట్లపై ఇక నుంచి టీఎస్‌కు బదులుగా టీజీ ఉండనుంది. ఈ మేరకు రవాణా శాఖ గైడ్‌లైన్స్ కూడా సిద్ధం చేస్తోంది. మరో రెండు మూడు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల కానున్నాయి. వానదారులపై భారం పడకుండా రవాణా శాఖ చర్యలు తీసుకుంటోంది. కాగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే 1.50 కోట్లకు పైగా వాహనాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు కొత్తగా 10 వేల నూతన వాహనాల రిజిస్ట్రేషన్స్ జరుగుతున్నాయి. అయితే ఇకపై కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే వాహనాల నంబర్ ప్లేట్లపై మాత్రమే టీజీగా మార్చే యోచనలో అధికారులు ఉన్నారు. దీంతో ప్రస్తుతం టీఎస్‌గా ఉన్న నెంబర్ ప్లేట్లు కొనసాగనున్నాయి. అలాగే విభజన అనంతరం ఇంకా ఏపీ నెంబర్ ప్లేట్లతోనే 30 లక్షల వాహనాలు కొనసాగుతున్నాయి. అయితే ఇప్పటికే ఉన్న నెంబర్లు ప్లేట్లు అన్నీ మార్చుకోవాలా అన్న చర్చ నడుస్తుంది.ఇప్పటి వరకు ఉన్న అనధికారిక సమాచారం మేరకు టీఎస్ నెంబర్ ప్లేట్లను మార్చుకోవాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం జీవో ఇచ్చిన తర్వాత.. అప్పటి నుంచి కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాలకు టీజీ కేటాయిస్తారు. ఏపీ పోయి.. టీఎస్ వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్ అయిన వాహనాల నెంబర్లను మార్చు కోవాల్సిన అవసరం లేదు. అవి యధావిధిగా కొనసాగుతాయి. కొత్తగా వచ్చిన వాహనాలకు మాత్రమే టీజీ కేటాయిస్తారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇదే పద్దతి కొనసాగింది. అప్పటి వరకు ఉన్న ఏపీ రిజిస్ట్రేషన్లు యధావిధిగా కొనసాగాయి. ఇప్పుడు కూడా అంతే అంటున్నారు కొందరు అధికారులు. ప్రభుత్వం జీవో వచ్చిన తర్వాత నుంచి రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే టీజీ ఉంటుంది. అలా కాకుండా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత టీఎస్ పేరుతో ఉన్న వాహనాల నెంబర్లు ప్లేట్లు మార్చాలి పెద్ద తలనొప్పిగా మారుతుందని.. కొన్ని లక్షల వాహనాలు

# మొక్కుబడి ప్రసంగాలతో లాభం లేదు

## ప్రజల సమస్యలపై కానారని చిత్తశుద్ది

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5:** ప్రతిసారి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజు రాష్ట్రపతి చేసే ప్రసంగం ఒక లాంఛనప్రాయమే అయినా రాష్ట్రపతి ప్రసంగాలకు ఎంతో ప్రామాణికత ఉంటుంది. నిజానికి ప్రభుత్వం రాసిచ్చిన ప్రసంగాన్ని మాత్రమే రాష్ట్రపతి చదువుతారు. అలాగే రాష్ట్రాల్లో గవర్నర్ ప్రసంగాలు కూడా ఇదే కోవలోకి వస్తాయి. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు తయారుచేసిన ప్రసంగ పాఠాలను చదువుతారు. అయితే రాష్ట్రపతి లేదా గవర్నర్లు ఈ సందర్భంగా ఏదైనా అభ్యంతరాలు చెప్పిన సందర్భం బహు అరుదు. ఆత్మవిమర్శ చేసుకుని ప్రసంగాన్ని రూపొందించి ఉంటే ఇలా జరిగేది కాదు. అనేకానేక సమస్యల ను ప్రస్తావిస్తూ..పరిష్కరించిన వాటి గురించి ప్రసంగంలో ప్రస్తావించి ఉంటే హుందాగా ఉండేది. ప్రతి రాష్ట్రపతి, తన ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించడం మామూలే. కాని, ఇతర రాజకీయ నాయకులు సభలో చేసే ప్రసంగాలు, ఎన్నికల సభల్లో చేసే ప్రసంగాలకు అది భిన్నంగా ఉంటుంది. ప్రభుత్వ గణాంక వివరాలను ప్రస్తావించడం మాత్రమే కాక, దేశ ప్రజలను చైతన్యపరిచే, వారికి ఆత్మస్థయిర్యం కలిగించే, భవిష్యత్ పట్ల ప్రేరణ కలిగించే అనేక అంశాలు ఇందులో చోటుచేసుకుని ఉండాల్సింది. కాని ఏటా రాష్ట్రపతి, గవర్నర్ ప్రసంగాల్లో అలాంటి మార్పులు కానరావడం లేదు. ప్రభుత్వాలు బ్రహ్మాండంగా పనిచేస్తున్నాయిన ప్రజంగాల్లో చెప్పిస్తున్నారు. ఇందుకు రాష్ట్రపతి, గవర్నర్లను తప్పు పట్టాల్సింది లేదు. ఎందుకంటే ఏ ప్రభుత్వం ఉంటే వారు రాసిచ్చిన ప్రసంగం మాత్రమే వారు చదువుతారు. సొంతంగా చేసిన ప్రంగంకాదు కనుక తప్పు పట్టడానికి లేదు. ప్రజలను ఆదుకోవడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి. ప్రతిపక్షాలు ఎంత నిరసన వ్యక్తం చేసినా పార్లమెంట్‌లో సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం ముందుకు రావడంలేదు. దురదృష్టకరమైన విషయం ఏమిటంటే అటు ప్రభుత్వ పక్షాన, ఇటు ప్రతిపక్షాల తరఫున సమర్థంగా మాట్లాడే నేతలు లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఆర్థిక సర్వేలోనే ద్రవ్యోల్బణం తీవ్రంగా పెరిగిపోతున్న విషయాన్ని పట్టించుకోవడం లేదు. దీనిపై చర్చించి ముందుకు సాగే ఆలోచన ఎక్కడా కానరావడం లేదు. ప్రతిపక్షాలను రెచ్చగొట్టడం, వారు గందరగోళం సృష్టిస్తే నెపం వారిమీదకు నెట్టివేసి తమ ఇష్టారాజ్యంగా బిల్లులను ఆమోదింప చేసుకోవడం ప్రభుత్వానికి అలవాటుగా మారిపోయింది.

# ఉద్యోగుల సమస్యలపై లోపించిన చిత్తశుద్ధి

## అన్ని వర్గాల ఉద్యోగులతోనూ జగన్ కయ్యం




**అమరావతి,ఫిబ్రవరి5:** మొన్నటి వరకు అమరావతి రైతుల సమస్యలు..వారి ఆందోళనలు.. తరవాత అంతకుమించి అన్న రీతిలో ఇప్పుడు ఉద్యోగుల ఆందోళనలు ఎపిని కుదిపేస్తున్నాయి. దీనికంతటి కీ టిడిపి కారణమని వైసిపి తప్పించుకోవడంఅలవాటుచేసుకుంది. టిడిపి రెచ్చగొడితేనే ఆందోళన చేస్తున్నారని అమరావతి రైతులను నిందించారు. ఇప్పుడు ఉద్యోగుల విషయంలోనూ అదే చేస్తున్నారు. అలాగని వారు ఊరుకోవడం లేదు. ఆందోళన చేసి..బలప్రదర్శనచేసి ఏం చేస్తారని ఎదురుదాడి చేస్తున్నారు. నిజానికి ప్రభుత్వ ఉద్యోగులపై ప్రజల్లో వ్యతిరేకత ఉంటుంది. వివిధ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చేవారిని ఉద్యోగులు వేధించడం పరిపాటే. ఈ కారణంగా వారిపై ప్రజల్లో సదభిప్రాయం ఉండదు. అంతమాత్రాన వారికి వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టవచ్చు అనుకుంటే పొరపాటే కాగలదు. వారు కూడా ప్రజల్లో భాగమే అని అంటూనే వారి సమస్యలపై సమగ్రచర్చకు అవకాశం ఇవ్వంద లేదు. ఉద్యోగులతో పెట్టుకున్న ప్రభుత్వాలు ఆ తర్వాత తగిన మూల్యం చెల్లించుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి.చంద్రబాబు, ఉద్యోగులను మంచి చేసుకోవడం కోసం అవసరానికి మించి మెతకవైఖరి ప్రదర్శించారు. అయినా 2019 ఎన్నికల్లో ఉద్యోగుల్లో అత్యధికులు ఆయనకు వ్యతిరేకంగా పనిచేశారు. అయితే ఇందుకు జగగన్ పూర్తి భిన్నం ఆయన కటువుగా ఉండడడానికి,ఫ్యూడలిస్టుగా ఉండడానికి ఇష్టపడతారు. ధిక్కార స్వరాన్ని జగన్ సహించరు. అందుకే ఉద్యోగుల విషయంలో కొంత కఠినంగా ఉండాల్సిందేనని జగన్‌రెడ్డి భావిస్తున్నట్టు ఉన్నారు. ఉద్యోగులకు ఎంత చేసినా సంతృప్తి చెందరని గతానుభవాలను దృష్టిలో పెట్టుకుని తగ్గాల్సిన అవసరం లేదని ప్రభుత్వం పట్టుదలగా ఉన్నట్టు అనిపిస్తోంది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వివిధ వర్గాలను భయపెట్టి పాలించడానికి అలవాటుపడిన జగన్‌రెడ్డి ఉద్యోగుల విషయంలో కూడా అదే ఆలోచన చేస్తున్నట్టున్నారు. మంత్రులు, సలహాదారులు కూడా కొంచెం బెదిరింపు ధోరణినే అవలంబిస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకోకుండా ఉద్యోగులు మొండిగా వ్యవహరించడం ఏమిటని ప్రభుత్వం మండిపడుతోంది. అంగన్‌వాడీలు సహా ఎవరు సమ్మె చేసినా పెద్దగా పట్టించుకోవడం లేదు. ఉద్యోగులు కూడా తెగేదాకా లాగకుండా సంయమనం పాటించడం మేలు.

# తగ్గుముఖం పట్టిన చలి

## క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్,ఫిబ్రవరి5:** రాష్ట్ర వ్యాప్తంగా చలి తగ్గుముఖం పట్టింది. నెల రోజులుగా వణికిస్తున్న చలి మరో నాలుగు రోజుల్లో పూర్తిగా తగ్గిపోనున్నది. నాలుగు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు భారీగా పెరిగి పోవడంతో..రాత్రివేళ చలి తీవ్రత తగ్గుతూ వస్తున్నది. మరో నాలుగు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా పొడి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. వారంలోగా ఎండలు పెరిగి చలి చాలావరకు తగ్గే పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. హైదరాబాద్ నగరంలో చలితీవ్రత తగ్గుముఖం పట్టినా..ఉష్ణోగ్రతల్లో మార్పులు ఉన్నా పొగమంచు ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా మినహా రాష్ట్ర మంతటా సగటు కనిష్ఠ ఉష్ణోగ్రతలు మూడు డిగ్రీల వరకు పెరిగాయి. రెండు జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రత బాగా పెరిగినా రాత్రి మాత్రం ఇంకా చలి తీవ్రత కొనసాగుతున్నది.

# రేవంత్ నిర్ణయాలపై తెలంగాణవాదుల్లో సానుకూలత

## జయజయహే రాష్ట్రగీతంగా మార్చడంపై హర్షాతిరేకాలు

## జాతి అస్తిత్వం కోసమే అంటూ రేవంత్ ట్వీట్

**హైదరాబాద్,ఫిబ్రవరి5:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సంచలన నిర్ణయాలు తీసుకుంటూ వార్తల్లో నిలుస్తోంది. తెలంగాణ ఉద్యమకారులు, మేధావుఉల కూడా ప్రబుత్వ నిర్ణయాలపై సానుకూలంగా స్పందిస్తున్నారు. కేబినెట్ సమావేశంలో రేవంత్ సర్కార్ తీసుకున్న నిర్ణయాలు ప్రస్తుతం రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా నిలిచాయి. 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించడం.. అలాగే వాహన రిజిస్ట్రేన్లలో ఇక నుంచి టీఎస్ బదులు టీజీగా మారుస్తూ మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. తెలంగాణలో కాంగ్రెస్ హయాంలో మారుతున్న విధానాలు, కేబినెట్‌లో తీసుకున్న సంచలన నిర్ణయాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. ఒక జాతి అస్థిత్వానికి చిరునామా ఆ జాతి భాష, సాంస్కృతిక వారసత్వమే. ఆ వారసత్వాన్ని సమున్నతంగా నిలబెట్టాలన్న సదుద్దేశంతో ముందుకు వెళ్తున్నాం. 'జయ జయహే తెలంగాణ' గీతాన్ని రాష్ట్ర అధికారిక గీతంగా ప్రకటించాం. సగటు తెలంగాణ ఆడబిడ్డ రూపురేఖలే తెలంగాణ తల్లి విగ్రహానికి ప్రతిరూపంగా తెలంగాణ తల్లిని రూపొందిస్తాం. రాచరికపోకడలు లేని చిహ్నమే రాష్ట్ర అధికారిక చిహ్నం రూపొందిస్తాం.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!

## ఎల్ఐసీ రికార్డు..!

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిశాయి. ఉదయం లాభాల్లో మొదలైన మార్కెట్లు ఆ తర్వాత అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. దీంతో ప్రారంభంలో వచ్చిన లాభాలు ఆవిరయ్యాయి. ఉదయం సెనెక్స్ 72,269.12 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఆ తర్వాత కొంత సేపు లాభాల్లో కొనసాగిన సెన్సెక్స్ అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 71,602.14 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 72,385.93 పాయింట్ల వరకు పెరిగింది. చివరకు 354.21 పాయింట్లు పతనమై 71,731.42 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 82.10 పాయింట్లు తగ్గి.. 21,771.70 పాయింట్ల వద్ద స్థిరపడింది. దాదాపు 1,528 షేర్లు పురోగమించగా.. 1,858 షేర్లు పతనమయ్యాయి. 103 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో టాప్ లూజర్స్‌లో యూపీఎల్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, గ్రాసిమ్ ఇండస్ట్రీస్ ఉన్నాయి. టాటా మోటార్స్, కోల్ ఇండియా, బీపీసీఎల్, సన్ ఫార్మా, సిప్లా లాభపడ్డాయి. రంగాలవారీగా చూస్తే, బ్యాంక్, క్యాపిటల్ గూడ్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎఫ్ఎంసీజీ 0.3–0.9 శాతం వరకు తగ్గాయి. ఆటో, ఫార్మా, మెటల్, ఆయిల్ అండ్ గ్యాస్, రియల్టీ ఒక్కొక్క శాతం పెరిగాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఇదిలా ఉండగా.. ప్రభుత్వ రంగ జీవిత సంస్థ సోమవారం కొత్త మైలురాయిని అందుకున్నది. పబ్లిక్ ఇష్యూ అనంతరం ఎల్ఐసీ షేరు తొలిసారిగా రూ.1000 మార్క్‌ను అందుకున్నది. ఓ దశలో 8.8శాతం పెరిగి రూ.1,028 గరిష్ఠానికి చేరుకుంది. చివరకు 5.32శాతం లాభంతో రూ.995.75 వద్ద స్థిరపడింది.



# లోయర్ సర్క్యూట్‌కు పేటీఎం షేర్..

ప్రముఖ ఫిన్ టెక్ సంస్థ 'వన్97 కమ్యూనికేషన్స్ లేదా పేటీఎం' షేర్ సోమవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో అంతర్గత ట్రేడింగ్ లో లోయర్ సర్క్యూట్ రూ.438.35ను తాకింది. మరో 10 శాతం నష్టపోయింది. హవాలా లావాదేవీలకు పాల్పడిందన్న ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తు చేయనున్నదన్న వార్తల నేపథ్యంలో పేటీఎం మరింత చిక్కుల్లో పడింది. గత మూడు సెషన్లలో పేటీఎం షేర్ 42.4 శాతం విలువ కోల్పోయింది. దీంతో రూ.20,500 కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ నష్టపోయింది. తాజా వార్తల నేపథ్యంలో మార్కెట్లో ఇన్వెస్టర్లు జీర్ణించుకునే పరిస్థితుల్లో లేరని, ఇప్పటి వరకు ఉన్న ఇన్వెస్టర్లు తమ స్టాక్స్ విక్రయించడానికి సిద్ధంగా ఉన్నారని యాక్సిస్ సెక్యూరిటీస్ రాజేశ్ పాల్వియా చెప్పారు. 2021 నుంచి హవాలా లావాదేవీలు, ఇల్లీగల్ బెట్టింగ్ ఆరోపణలపై పేటీఎం.. ఈడీ దర్యాప్తును ఎదుర్కొంటున్నది. పేటీఎం నుంచి హవాలా లావాదేవీలు జరుగుతున్నట్లు సందేహాలు వ్యక్తం అవుతున్నాయని,

నో యువర్ కస్టమర్ (కేవైసీ) నిబంధనలు ఉల్లంఘించినట్లు అనుమానాలు ఉన్నాయని కొన్ని నెలల క్రితమే ఈడీ అధికారులను ఆర్బీఐ అలర్ట్ చేసిందని సమాచారం. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ (పీపీబీఎల్)లో పేరెంట్ సంస్థ 'పేటీఎం'కు 49 శాతం వాటా ఉంది. తాజా పరిణామాలు పేటీఎం ప్రతిష్టపై ఆందోళనకరంగా ఉన్నాయని జెఫరీస్ అనలిస్ట్లు పేర్కొంది. దీనివల్ల సుపరిపాలన, రుణ పరపతి బిజినెస్ సవాళ్లను ఎదుర్కొంటుందని తెలిపింది.



# పేటీఎం ఖాతాల్లో కేవైసీ రూల్స్ ఉల్లంఘన..

# లావాదేవీలపై ఆర్బీఐ ఆంక్షలు..!

సామాన్యుడి నుంచి కార్పొరేట్ సంస్థల వరకూ ఇప్పుడంతా అంతా 'డిజిటల్‌మయం' డిజిటల్ లావాదేవీలు.. ఆన్‌లైన్ పేమెంట్స్.. ఫిన్ టెక్ సంస్థలదే హవా.. కానీ, లాభాలార్జనే ధ్యేయంగా పని చేస్తున్న ఫిన్ టెక్ సంస్థలు ఇతర అంశాలేవీ పట్టించుకోవడంలేదు. దీనికి నిదర్శనం ప్రముఖ ఫిన్ టెక్ సంస్థ 'పేటీఎం' అనుబంధ పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ (పీపీబీబీఎల్) నిర్వహణ తీరు. సరైన వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టకుండానే వందల ఖాతాలు క్రియేట్ చేస్తున్నది పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్. దీని కారణంగానే వచ్చేనెల ఒకటో తేదీ నుంచి ఖాతాదారుల నుంచి డిపాజిట్ల స్వీకరణ, క్రెడిట్ ఫెసిలిటీ కల్పించకుండా పేటీఎంపై ఆర్బీఐ ఆంక్షలు విధించింది. పీపీబీఎల్ సరైన 'నో యువర్ కస్టమర్ కేవైసీ' నిబంధనలు అమలు చేయకుండానే తన ప్లాట్‌ఫామ్‌పై వందల కోట్ల లావాదేవీలు నిర్వహిస్తున్నదన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రూ.కోట్లలో హవాలా లావాదేవీలు జరిగి ఉంటాయన్న సందేహాలు వెల్లువెత్తున్నాయి. 1000కి పైగా యూజర్లు తమ ఖాతాలకు ఒకే పాన్ నంబర్ ' లింక్



చేసినట్లు పీపీబీఎల్ బయటి ఆడిటర్లు, ఆర్బీఐ నిర్వహించిన విచారణలో తేలింది. సరైన వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టకుండానే ఖాతాలు క్రియేట్ చేశారని తెలుస్తున్నది. వీటిలో కొన్ని ఖాతాల ద్వారా హవాలా లావాదేవీలు జరిగి ఉంటాయని ఆర్బీఐ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు సందేహస్పద ఖాతాల వివరాలను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి, కేంద్ర హోంశాఖ, ప్రధానమంత్రి కార్యాలయా (పీఎంఓ)నికి అందజేసినట్లు అధికార వర్గాల కథనం. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ (పీపీబీఎల్)లో చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరిగినట్లు రుజువైతే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టోరెట్ (ఈడీ) దర్యాప్తు చేస్తుందని కేంద్ర ఆర్థిక శాఖ రెవెన్యూ విభాగం కార్యదర్శి సంజయ్ మల్హోత్రా చెప్పారు. పేటీఎం, దాని అనుబంధ సంస్థల మధ్య జరిగిన ప్రధాన లావాదేవీల వివరాలను కూడా బయటపెట్టలేదన్న ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే జరిగితే రెగ్యులేటరీ సంస్థల దర్యాప్తు పెరుగుతుందని పేటీఎం వర్గాల కథనం. ప్రత్యేకించి పేటీఎం పేమెంట్స్ బ్యాంక్, పేరెంట్ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ మధ్య లింకేజీ, సుపరిపాలన ప్రమాణాల అమలులో లొసుగులు కనిపించాయి. పేరెంట్ యాప్ పేటీఎం ద్వారా డేటా ప్రైవసీ నిబంధనను అడ్డం పెట్టుకుని లావాదేవీలు జరిపారా అన్న అనుమానాలు రావడంతో అన్ని రకాల ఆర్థిక లావాదేవీలపై ఆర్బీఐ ఆంక్షలు విధించింది. కానీ తమ సంస్థపై ఎటువంటి నియంత్రణ సంస్థల చర్యలు ఉండవని పేటీఎం ఫౌండర్ విజయ్ శేఖర్ శర్మ చెప్పారు.

# సొంతిల్లు.. ఏది బెటర్ సొంతిల్లు

# మనలో ప్రతి ఒక్కరికీ ఓ కామన్ ఎమోషన్

సొంతిల్లు మనలో ప్రతి ఒక్కరికీ ఓ కామన్ ఎమోషన్, సోషల్ స్టేటస్. ఉద్యోగంలో స్థిరపడగానే మొదటగా ఆలోచించే ఫస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ ఆప్షన్ సొంతింటి కల నేరవేర్చుకోవడమే. అయితే ధర కాస్త ఎక్కువ పట్టెనా గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న (రెడీ టు మూవ్) ఇంటికి వెళ్దామా.. నాలుగు రోజులు లేటైనా కాస్త తక్కువ ధరకు దొరికే అండర్ కన్‌స్ట్రక్షన్ ప్రాపర్టీ తీసుకు ందామా అనే డైలమా చాలామందిలో ఉంటోంది. ఇందులో ఉండే ప్లస్, మైనస్ ఏంటో ఒకసారి చూద్దాం. నిర్మాణంలో ఉన్న నివా సంనిర్మాణంలో ఉన్న ప్రాపర్టీ సాధారణంగానే కాస్త రేటు తక్కువగా ఉంటుంది. ఎందుకంటే బిల్డర్‌కు నిధుల కొరత ఉంటుంది కాబట్టి మీరిచ్చే డౌన్ పేమెంట్, బ్యాంకులిచ్చే మైల్ స్టోన్ పేమెంట్‌లతోనే వాళ్ల బర్డెన్ కొద్దిగా తగ్గుతుంది. అందువల్ల తక్కువకే మీకు ఇల్లు లభిస్తుంది. రెడీ టు ఆక్యుపై వాటితో పోల్చితే కనిష్ఠంగా 10 శాతం నుంచి గరిష్ఠంగా 30 శాతం వరకూ ధరలో తేడా ఉండొచ్చు. ఇదే మీకు బాగా కలిసొచ్చే అంశం, టెంప్టింగ్ పాయింట్ కూడా. ఇందులో కాస్త పెద్ద ప్రాపర్టీ కొనేందుకు కూడా అవకాశాలు ఎక్కువే. ప్రీ–ఈఎంఐ చెల్లిస్తారు కాబట్టి వడ్డీ భారం సైతం తక్కువగానే ఉంటుంది. గృహ రుణంపై ఇక్కడ ఇంట్రెస్ట్ మాత్రమే చెల్లిస్తారు.. అసలు చెల్లించరు. ఇక నిర్మాణం జరుగుతోంది కనుక మీ అభిరుచికి తగ్గట్టు మార్పులు, చేర్పులు చేసే అవకాశం ఉంటుంది. ఇప్పటికే కట్టిన ఇంట్లో ఇదంతా చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. బిల్డింగ్ నిర్మాణం ఎలా అవుతోంది.. మెటీరియల్ ఏం వాడుతున్నారు.. వర్క్ ఎంత



క్వాలిటీగా ఉందని మీరు ప్రత్యక్షంగా గమనించవచ్చు.

ఇక సమస్యలివి. డెవలపర్ ఆర్థిక స్తోమతపై మనకు క్లారిటీ ఉండదు. అనుకున్న సమయానికి నిర్మాణం పూర్తవుతుందనే కచ్చితమైన భరోసా లేదు. నిర్మాణ, పర్యావరణ సంబంధ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ వంటి వాటిల్లో జాప్యం జరుగవచ్చు. ఒక్కోసారి ఊహించిన దానికంటే చాలా ఆలస్యం కావచ్చు. ఇది ఆర్థికంగా మనపై ప్రభావాన్ని చూపిస్తుంది. నిర్మాణం ఆలస్యమైతే అటు అద్దె కట్టుకోవాలి, ఇటు ఈఎంఐలు చెల్లించాలి. ఇది మానసిక ఒత్తిడికి దారితీయవచ్చు. పూర్తయిన ఇల్లుసా ధారణంగానే ఈ ఇండ్లు ధర ఎక్కువగా ఉంటాయని ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. నిర్మాణంలో ఉన్న ఇల్లు లేదా ఫ్లాట్.. ఎస్ఎఫ్‌టీ రూ.5,500 ఉంటే, ఇది రూ.6,500/7,000 వరకూ ఉండొచ్చు.

అయితే ఎలివేషన్, డిజైన్, నిర్మాణ నాణ్యత అన్నీ మనకు నచ్చితేనే ఎంపిక చేసుకోవచ్చు. కండ్ల ముందు ప్రాపర్టీ కనిపిస్తోంది కాబట్టి మనకు మరింత నమ్మకం కలుగుతుంది. వెంటనే చేరిపోయే అవకాశంతోపాటు ఈఎంఐలో అద్దె నగదు భర్తీ వల్ల భారం ఉండదు. ట్యాక్స్‌పేయర్లు పన్ను మినహాయింపులు, ప్రోత్సాహకాలను వెంటనే పొందవచ్చు. ఇదీ సంగతి..రెడీ టు మూవ్ ఇండ్లను కొన్నవారిలో మెజారిటీ కొనుగోలుదారుల నుంచి ఫిర్యాదులు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా నిర్మాణంలో నాణ్యతా వైఫల్యాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. బిల్డర్ల అత్యాశ కొంపముంచుతున్నది. ఇండ్లు కడుతున్నప్పుడు నాసిరకం మెటీరియల్ వాడటం, అరకొర వాటర్ క్యూరింగ్ ప్రాసెస్, అగ్గువకే దొరికే వైరింగ్, విద్యుత్తు సామాగ్రి ఫిట్టింగ్, ఫ్లోరింగ్, ప్లంబింగ్, శానిటరీ ఉత్పత్తులను వాడుతుండటం సమస్యల్ని తెచ్చిపెడుతున్నది. దీంతో ఇల్లు కొన్నప్పుడు బాగానే ఉన్నా.. కొద్ది నెలలకే గోడలకు తేమ రావడం, పగుళ్లు ఏర్పడటం జరుగుతున్నాయి. వర్షాకాలంలో శ్లాబులో నుంచి నీరు కారుతుండగా.. ఎండాకాలంలో ఓవర్ లోడ్‌తో విద్యుత్తు వైరింగ్ ఫెయిలైపోవడం ఇబ్బందికర పరిస్థితుల్ని తెచ్చిపెడుతున్నది. కాలంతో సంబంధం లేకుండా వాటర్ పైపుల లీకేజీలు ఉండనే ఉంటున్నాయి. కానీ నిర్మాణంలో ఉన్న ఇండ్ల విషయంలో ఈ తరహా సమస్యల్ని కొనుగోలుదారులు అధిగమించగలుగుతున్నారు. కాకపోతే సరైన బిల్డర్ దొరక్కపోతే నిర్మాణ సమయం పెరిగి అనవసరపు ఆర్థిక ఇబ్బందుల్ని మాత్రం చవిచూడాల్సి వస్తున్నది.

### గ్లోబల్ మార్కెట్లలోకి వివో వీ30 ఆవిష్కరణ..

## ఇవీ డిటైల్స్..!



ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో తన వివో వీ30 ఫోన్ ను సెలెక్టెడ్ గ్లోబల్ మార్కెట్లలో ఆవిష్కరించింది. ఈ ఫోన్ క్వాల్‌కామ్ స్నాప్ డ్రాగన్ 7 జెన్ 3 ఎస్వోసీ చిప్ సెట్ తో వస్తుంది. 3డీ కర్వ్‌డ్ అమోలెడ్ స్క్రీన్ విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, ట్రిపుల్ రేర్ కెమెరా యూనిట్ ఉంటాయి. వివో ఎస్18 ఫోన్ ను రీబ్రాండ్ చేసి విడుదల చేసినట్లు కనిపిస్తున్నది. త్వరలో భారత్ తోపాటు ఇతర గ్లోబల్ మార్కెట్లలో ఆవిస్కరిస్తామని తెలిపింది. వివో వీ 30 ఫోన్ ఆండ్రాయిడ్ 14 విత్ ఫన్ టచ్ ఓఎస్ 14 విత్ 6.78 అంగుళాల ఫుల్ హెచ్డీ (1260ఐ2800 పిక్సెల్స్) అమోలెడ్ డిస్ ప్లే విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుకలిగి ఉంటుంది. ట్రిపుల్ ఔరా రేర్ కెమెరా సెటప్ ఉంటుంది. 50–మెగా పిక్సెల్ ఓమ్నీ విజన్ ఓవీ50ఈ సెన్సర్ విత్ సపోర్ట్ ఫర్ ఓఐఎస్ (ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్), 50–మెగా పిక్సెల్ అల్ట్రా వైడ్ యాంగిల్ కెమెరా అండ్ పోర్ట్రెట్ సెన్సర్ కెమెరా ఉంటుంది. ఇక సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 50–మెగా పిక్సెల్స్ సెన్సర్ కెమెరా ఉంది. 80వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నది. బ్లూమ్ వైట్, లష్ గ్రీన్, నోబుల్ బ్లాక్, వేవింగ్ ఆక్వా కలర్స్‌లో లభిస్తుంది. 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ, 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ, 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ కలిగి ఉంటుంది.

### కష్టాల మధ్య శ్రమతో జనవరి వేతనాల పేమెంట్..

## బైజూస్ రవీంద్రన్




రుణాలు, వాటి వడ్డీ వాయిదాల చెల్లింపులతో ఆర్థిక సమస్యల్లో చిక్కుకున్న ప్రముఖ ఎడ్ టెక్ స్టార్టప్ బైజూ'స్ తమ ఉద్యోగులకు జనవరి వేతనాలను చెల్లించింది. తాము ఎంతో శ్రమకోర్చి వేతనాలు చెల్లించామని బైజూ'స్ సీఈఓ బైజూ రవీంద్రన్ స్వయంగా తెలిపారు. కంపెనీ ఇన్వెస్టర్లు సృష్టించిన కృత్రిమ కొరత వల్లే ఆలస్యమైందని పేర్కొన్నారు. 'సోమవారం కల్లా వేతనాలు అందుతాయని మీకు సమాచారం ఉందని నాకు తెలుసు. మీలో చాలా మంది నా పరిస్థితిని అర్థం చేసుకుని మరికొంత కాలం వెయిట్ చేస్తామని లేఖ రాశారు. కానీ సోమవారం దాక వెయిట్ చేయనక్కరలేదు. కొన్ని నెలలుగా మీ వేతనాలు చెల్లించడానికి నేను పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా.. చట్టబద్ధ అర్హత పొందిన వేతనం మీకు అందించేందుకు ఈసారి మరింత పోరాడాల్సి వచ్చింది. ప్రతి ఒక్కరూ ఊహించని నిర్ణయాలతో త్యాగాలు చేశారే గానీ.. సంస్థను ఎవరూ వీడలేదు. మనపై మనకు ఉన్న నమ్మకమే దీనికి కారణం. ఆత్మగౌరవం ఉంటే అన్నీ ఉన్నట్లే' అని ఉద్యోగులకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

ప్రతి నెలా సిబ్బంది వేతనాల చెల్లింపునకు బైజూ'స్ సుమారు రూ.70 కోట్లు ఖర్చు చేస్తున్నది. ఉద్యోగుల జనవరి వేతనాలను యాజమాన్యం ఆలస్యంగా చెల్లిస్తుందని ఇటీవల మీడియా కథ నాలు వచ్చాయి. ఇక రవీంద్రన్‌ను బైజూ'స్ సీఈఓగా తొలగించేందుకు ఇన్వెస్టర్లంతా ఏకమయ్యారంటూ వచ్చిన వార్తలపై స్పందించిన యాజమాన్యం.. ఇన్వెస్టర్లకు ఆ హక్కు లేదని స్పష్టం చేసింది.

## త్వరలో భారత్ మార్కెట్లోకి ఇన్‌ఫినిక్స్

### హాట్ 40ఐ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!




ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ ఇన్‌ఫినిక్స్ తన ఇన్‌ఫినిక్స్ హాట్ 40ఐ ఫోన్ త్వరలో భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ఇన్‌ఫినిక్స్ హాట్ 40ఐ ఫోన్ 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు, 480 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తోపాటు 6.56–అంగుళాల హెచ్డీం (720ఐ1612 పిక్సెల్స్) డిస్ ప్లే కలిగి ఉంటుంది. ఇది మీడియాటెక్ హెలియో జీ88 ఎస్వోసీ చిప్ సెట్ తో వస్తున్నది. ఇన్ ఫినిక్స్ హాట్ 40ఐ ఫోన్ 50–మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్, అన్‌స్పెసిఫైడ్ ఏఐ బ్యాక్డ్ సెకండరీ సెన్సర్ అలాంగ్ సైడ్

ఏ రింగ్ ఎల్ఈడీ ఫ్లాష్ యూనిట్ ఉంటుంది. సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32–మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉం టుంది. 18 వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాట రీతో వస్తున్నది. దీని ధర సుమారు రూ.16 వేల (200 డాలర్లు) లోపు ఉంటుందని భావిస్తున్నారు. హరిజాన్ గోల్డ్, పామ్ బ్లూ, స్టార్ లిట్ బ్లాక్, స్టార్ ఫాల్ గ్రీన్ కలర్ ఆప్షన్లలో ఈ ఫోన్ లభిస్తుంది.

## ఎయిర్‌ఇండియా సహా ఆ మూడు

## సంస్థలపై సీబీఐ చార్జిషీట్..!




ఎయిర్ ఇండియా మాజీ ఎండీ అరవింద్ జాదవ్‌తోపాటు ఎస్ఏపీ ఇండియా, ఐబీఎంలపై సీబీఐ చార్జిషీట్ దాఖలు చేసింది. 2011లో సాఫ్ట్ వేర్ కొనుగోలు చేసినప్పుడు రూ.225 కోట్ల విలువైన సాఫ్ట్ వేర్ కొనుగోలు చేయ డంలో అవకతవకలు జరిగాయని గుర్తించిన సివిల్ విజిలెన్స్ కమిషన్ (సీవీసీ).. ఈ అంశాన్ని సీబీఐ దర్యాప్తునకు సిఫా రసు చేసింది. దీనిపై కేసు నమోదు చేసిన సీబీఐ.. ఆరేండ్ల పాటు సుదీర్ఘ విచారణ తర్వాత తాజాగా చార్జిషీట్ దాఖలు చేసింది. ఐపీసీలోని 120, అవినీతి నిరోధక చట్టంలోని కొన్ని రూల్స్‌కు అనుగుణంగా చార్జిషీట్ నమోదు చేసింది. సరైన టెండర్ ప్రక్రియ నిర్వహించకుండానే ఎస్ఏపీ ఏజీ నుంచి ఈఆర్పీ అనే సాఫ్ట్‌వేర్‌ను ఎయిర్ ఇండియా ఎంపిక చేసింది.

సంబంధిత పౌర విమానయాన శాఖ అనుమతి కూడా తీసుకోకుండానే సాఫ్ట్ వేర్ కొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. 2009, 2010ల్లో కార్యదర్శులు, మంత్రుల బృందాలకు ఈ విషయమై ప్రెజెంటేషన్ ఇచ్చామని ఎయిర్ ఇండియా తెలిపింది. ఇదిలా ఉంటే గతంలో ఒరాకిల్ నుంచి తీసుకున్న ఈఆర్పీ సాఫ్ట్‌వేర్ ఉండగా, కొత్త సాఫ్ట్‌వేర్ ఎందుకు తీసుకున్నారన్న విషయమై క్లారిటీ లేదు. దానిని సరి చేసేందుకు ప్రయత్నించినట్లు ఆధారాలు కనిపించడం లేదని సమాచారం. ఓపెన్ టెండర్ ప్రక్రియ చేపట్టకుండానే ఎస్ఏపీ, ఐబీఎంలకు నామినేషన్ పద్ధతిలో ఈ కాంట్రాక్టును ఎయిర్‌ఇండియా అప్పగించిందన్న ఆరోపణలు ఉన్నాయి.

# దీపావళికల్లా ఐపీఓ ..

## భారీ నిధుల సేకరణకు హ్యుండాయ్ 'స్కెచ్'..!




దక్షిణ కొరియా ఆటోమొబైల్ కంపెనీ హ్యుండాయ్ మోటార్ దేశీయంగా కార్ల విక్రయంలో రెండో స్థానంలో కొనసా గుతున్నది. దాదాపు మూడు దశాబ్దాల క్రితం భారత్ మార్కెట్లోకి ఎంటరైన హ్యుండాయ్.. తాజాగా ఐపీఓ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ అయ్యేందుకు సిద్ధం అవుతోంది. ఐపీఓ ద్వారా అత్యధికంగా నిధులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఇంతకుముందు ఐపీఓ ద్వారా ఎల్ఐసీ రూ.21 వేల కోట్ల నిధులు సేకరించింది. ఇంతకంటే ఎక్కువ నిధులు సమీకరిస్తే ఎల్ఐసీ రికార్డును అధిగమిస్తుంది.భారత్ ఈక్విటీ మార్కెట్ తోపాటు ఆసియా-పసిఫిక్ దేశాల ఎక్స్ఛేంజ్ ల్లో పలు సంస్థలు లిస్టింగ్ అయ్యాయి. హ్యుండాయ్ మోటార్ కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ ప్రస్తుతం 22-28 బిలియన్ డాలర్లు ఉంటుందని బ్యాంకర్లు చెబుతున్నట్లు సమాచారం. వచ్చే దీపావళి నాటికి ఐపీఓ ద్వారా స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ తో 39 బిలియన్ డాలర్లకు పెరుగుతుంది. దీంతో భారత్ లోనూ హ్యుండాయ్ ఎం-క్యాప్ పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.కంపెనీలో సంస్కరణలు తీసుకునే అవకాశం కనిపిస్తున్నది. 2024లో నాలుగు నుంచి ఐదు శాతం గ్రోత్ సాధించొచ్చని తెలుస్తున్నది. 4.9 లక్షల కోట్ల డాలర్ల పెట్టుబడి ఖర్చుతోపాటు 5.6 లక్షల కోట్ల డాలర్లు రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ కోసం మొత్తం 12.4 లక్షల కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టాలని హ్యుండాయ్ మోటార్స్ ప్రణాళికలు సిద్ధం చేసింది.

# ఆర్బీఐ ఆంక్షలతో కష్టాల్లో పేటీఎం..

## రెండు సెషన్లలో ఎం-క్యాప్ ఎంత నష్టపోయిందంటే..?!




ఒకప్పుడు ఫిన్‌టెక్ సంస్థగా సేవలు ప్రారంభించిన పేటీఎం ఇప్పుడు కష్టాల్లో చికుక్కున్నది. ఖాతాదారుల నుంచి డిపాజిట్లు స్వీకరించొద్దని పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ 2024 ఫిబ్రవరి 29 తర్వాత పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఖాతాదారుల నుంచి డిపాజిట్లు స్వీక రించొద్దు. వినియోగదారుల ఖాతాలు, ప్రీపెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్లు, వాలెట్లు, ఫాస్టాగ్ లు, నేషనల్ కామన్ మొబిలిటీ (ఎన్సీఎంసీ) కార్డులు, తదితర కార్డులు, ఖాతా దారులతో ఎటువంటి క్రెడిట్ లావాదేవీలు గానీ, టాపప్ రుణాల మంజూరు ప్రక్రియ ఈ నెలాఖరు తర్వాత చేయరాదు' అని ఆర్బీఐ జారీ చేసిన సర్క్యులర్‌లో స్పష్టం చేసింది.పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ (పీపీబీఎల్) లావాదేవీలపై బయటి ఆడిటర్లు సమర్పించిన పూర్తిస్థాయి ఆడిట్ నివేదికతోనే ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ కొన్ని నిబంధనలను ఉల్లంఘించడంతోపాటు పర్యవేక్షణా లోపాలు ఉన్నాయని తేలినందునే సంస్థపై మరింత పర్యవేక్షణ చర్యలు చేపట్టాల్సి వచ్చిందని ఆర్బీఐ తెలిపింది.

పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ్ (పీపీబీఎల్)పై ఆర్బీఐ ఆంక్షలు విధించడంతో దాని పేరెంట్ సంస్థ 'వన్97 కమ్యూని కేషన్స్ (పేటీఎం) షేర్ గత గురు, శుక్రవారాల్లో 40 శాతం నష్టపోయింది. రెండు రోజుల్లో సంస్థ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.17,378.41 కోట్ల నష్టంతో రూ.30,931.59 కోట్లకు పతనమైంది. 2021లో ఐపీఓ ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ అయినప్పటి నుంచి పేటీఎం షేర్ 77 శాతం పతనమైంది.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి..

## ఎప్పుడైనా కూలొచ్చు : శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్‌నగర్ :** గత రెండు నెలల కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో అసంతృప్తి నెలకొందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనే బెటర్ అని ప్రజలు అనుకుంటున్నారని తెలిపారు. నారాయణ పేట జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు ఎస్ రాజేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ పాల్గొని మాట్లాడారు.ఆసరా లబ్దిదారులు, రైతులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అస్యహించుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత సర్కార్ ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి రేవంత్ రెడ్డి తీసుకొచ్చారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అందరం కలిసి మహబూబ్‌నగర్ ఎంపీ స్థానాన్ని బీఆర్ఎస్ పార్టీకి కట్టబెట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ సర్కార్ హయాంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు సమర్థవంతంగా అమలయ్యాయని తెలిపారు.

రైతుబంధు, ఆసరా పెన్షన్లు సమ యానికి పడ్డాయని దాంతో రైతులు, ఆసరా లబ్దిదారులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేకపోతుందని శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు.

# దేశంలో ప్రతీది కొనగలిగే పార్టీ ఒక్కటే..

## బీజేపీపై ఢిల్లీ సీఎం పరోక్ష విమర్శలు




బీజేపీ నేతలు తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు ప్రయత్నించారన్న ఆరోపణల కేసులో ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు నోటీసులు ఇవ్వడంపై.. ఆప్ కన్వీనర్, ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ స్పందించారు. క్రైమ్ బ్రాంచ్ నుంచి వచ్చిన పోలీస్ అధికారులు మా ఇంటి ముందు పెద్ద డ్రామా నడిపించారని, వాళ్లు పోలీస్ డిపార్టుమెంటులో చేరింది డ్రామాలు ఆడటానికి కాదని అన్నారు.వాళ్ల రాజకీయ గురువులు ఢిల్లీ పోలీసులను జోక్‌గా మార్చారని కేజ్రీవాల్ విమర్శించారు. ఆప్ ఎమ్మెల్యేలను కొనడానికి ఎవరు సంప్రదింపులు జరిపారని వాళ్లు అడుగుతున్నారని, ఇది ఎవరికైనా తెలియని విషయమా..? అని ఆయన ప్రశ్నించారు. దేశంలో ప్రతీది కొనుగోలు చేసే పార్టీ ఒక్కటే ఉందని పరోక్షంగా బీజేపీని ఎద్దేవా చేశారు.

# తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం

## త్వరలోనే కూలిపోతుంది.. వైసీపీ ఎంపీ

### విజయసాయిరెడ్డి సంచలన వ్యాఖ్యలు



తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తొంద రలోనే కూలిపోతుందని వ్యాఖ్యానించారు. లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై సోమవారం వైసీపీ తరఫున విజయసాయి రెడ్డి ప్రసం గించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని విజయసాయిరెడ్డి విమర్శించారు. అన్యాయంగా రాష్ట్రాన్ని విభజించారని ఆరోపించారు. అందుకే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేండ్ల దాకా ఆ పార్టీకి అధికారం దక్కలేదని విమర్శించారు. ఇప్పుడు కూడా అబద్ధపు హామీలు ఇవ్వడం వల్లనే కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు అధికారం అప్పగించారని తెలిపారు.

# ప్రజాస్వామ్యం ఖూనీకి అనుమతించం..

## చండీగఢ్ మేయర్ ఎన్నికలపై సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ:** ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడాన్ని తాము అనుమతించబోమని సుప్రీంకోర్టు పేర్కొంది. చండీగఢ్ మేయర్ ఎన్నికలపై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. రిటర్నింగ్ అధికారి చేసిన పని ప్రజాస్వామ్యాన్ని హత్య చేసినట్లేనని ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ మండిపడ్డారు. 'ఆయన కెమెరా వైపు చూస్తూ బ్యాలెట్ పేపర్లు పాడు చేయడం వీడియోలో స్పష్టంగా కనిపిస్తోంది. ఆ అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి' అని అన్నారు. సాయంత్రం 5 గంటలలోపు అన్ని రికార్డులను భద్రపరచాలని రిజిస్ట్రార్ జనరల్‌ను ఆదేశిం చారు.కాగా, మంగళవారం సమర్పించాలని భావించిన చండీగఢ్ పాలనా యంత్రాంగం బడ్జెట్ సెషన్‌ను కూడా సుప్రీంకోర్టు స్తంభింపజేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు బడ్జెట్‌ను సమర్పించవద్దని న్యాయమూర్తులు చంద్రచూడ్, జేబీ పార్దివాలా, మనోజ్ మిశ్రాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 12కు వాయిదా వేసింది.జనవరి 30న జరిగిన చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో ఆప్‌కు చెందిన 8 ఓట్లు చెల్లవని రిటర్నింగ్ అధికారి అనిల్ పేర్కొన్నారు. దీంతో 16 ఓట్ల మెజార్టీతో బీజేపీ గెలిచింది.


ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) దీనిపై తొలుత పంజాబ్-హర్యానా హైకోర్టును ఆశ్రయించింది. అక్కడ ఊరట లభించకపోవడంతో సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ప్రిసైడింగ్ అధికారి ఎన్నికల్లో రిగ్గింగ్‌కు పాల్పడ్డారని ఆరోపిం చింది. బ్యాలెట్ పేపర్లను ట్యాంపరింగ్ చేసిన ఆయనను అరెస్టు చేయాలని డిమాండ్ చేసి ంది.చండీగఢ్ మేయర్ ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగలేదని తన పిటిషన్‌లో ఆప్ పేర్కొంది. బ్యాలెట్ పేపర్లను తారుమారు



చేయడంతో బీజేపీకి అనుకూలంగా ఫలితాలు వచ్చాయని ఆరోపించింది. ఈ నేపథ్యంలో చండీగఢ్ మేయర్ ఎన్నికలను రద్దు చేయాలని సుప్రీంకోర్టును కోరింది.

# ఈ లోకంలో ప్రశాంతంగా జీవించేవారు ఎవరు?

ఒక ఆశ్రమంలో గురువు, గురుపత్ని పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నారు. గురుపత్నికి ఓ అనుమానం వచ్చి 'స్వామీ ఈ లోకంలో ప్రశాంతంగా జీవించేవారు ఎవరు?' అని భర్తను అడిగింది. దానికి ఆయన 'నీ దృష్టిలో ఎవరు ప్రశాంతంగా ఉంటున్నారో చెప్పు' అని అడిగాడు. దానికామె 'సర్వం ఎరిగినవారు మీరే చెప్పాలి' అంది.'ముందుగా నీ అభిప్రాయం వెల్లడించు' అన్నాడు గురువు. 'మీరు అడిగారు కాబట్టి చెబుతున్నా! పుష్కలంగా ధనం ఉన్నవాళ్లే! వారి కోరికలు అన్నీ తీరుతాయి. ఏ సమస్యా లేకుండా ఉంటారు. అలాంటి వారే ప్రశాంతంగా జీవించగలుగుతారు' అని బదులిచ్చింది గురుపత్ని. దానికి గురువు నవ్వి 'నీ ఊహ తప్పు దేవీ! ధనం పాపిష్టిది. దాని కోసం ఎందరినో నమ్మించి, ద్రోహం చేయాల్సి వస్తుంది. లౌకికమైన కోరికలు డబ్బుతో తీరుతాయి.రోగాన్నీ డబ్బుతో నయం చేసుకోవచ్చు. కానీ, ఎంత డబ్బున్నా.. వ్యాధి వల్ల కలిగే బాధను అనుభవించక తప్పదు కదా!' అని బదులిచ్చాడు. 'మరి ప్రశాంతంగా ఉండేది ఎవరు స్వామి?' అని మళ్లీ అడిగింది గురుపత్ని. 'లాభనష్టాల్లో, సుఖదుఃఖాల్లో భగవంతుణ్ని విస్మరించని వాడే ప్రశాంతంగా జీవించగలడు.జీవితాన్ని ప్రసాదించిన తల్లిదండ్రులు, దైవం పట్ల ఎవరైతే కృతజ్ఞతా భావంతో ఉంటారో వాళ్లే ప్రశాంత జీవనం సాగించగలరు' అని చెప్పాడు. 'వారికీ కష్టాలు వస్తుంటాయి కదా! ఇక ప్రశాంతత ఎక్కడ ఉంటుంది' అని అడిగిందామె! 'ఆ కష్టంలోనూ భగవంతుణ్ని నమ్ముకున్నవాడికి ఏ బాధలూ ఉండవు. సంపదతో కలగని ప్రశాంతత భగవత్ సాన్నిధ్యంతో లభిస్తుంది' అని వివరించాడు గురువు.



# పేటీఎంలో అవకతవకలు..!

## సీబీఐ మౌనంపై ప్రశ్నలు లేవనెత్తిన కాంగ్రెస్..!


పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ నిర్వహణ లోపాలు, కేవైసీలో అవకతవకల నేపథ్యంలో మార్చి ఒకటో తేదీ నుంచి ఖాతాదారుల నుంచి డిపాజిట్ల స్వీకరణ, క్రెడిట్ ఫెసిలిటీ కల్పించకుండా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సీబీఐ లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. కాంగ్రెస్ నాయకులు సుప్రియా శ్రీనాటే మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ పేటీఎం పేమెంట్ బ్యాంక్‌పై నిషేధం విధించిందని.. ఇందులో ఆర్‌బీఐ మనీలాండరింగ్ ఆరోపణలు చేసినా సీబీఐ ఎందుకు మౌనం వహిస్తుందని ప్రశ్నించారు.ఎటీఎం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్‌బీఐ చర్య తీసుకున్న తర్వాత, ఆ కంపెనీపై మనీలాండరింగ్‌కు సంబంధించి తీవ్రమైన ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎలాంటి చర్యలు తీసుకుందని ఆమె నిలదీశారు. రాజకీయ నేతలపై 95శాతం కేసులున్నాయని.. దీనిపై ఈడీ సంతృప్తిగా ఉందా? అంటూ ప్రశ్నించారు. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ యూజర్ల డేటా సురక్షితంగా ఉందా? బీజేపీతో షేర్ చేయడం లేదా? అన్నారు. ఇన్ని ఉల్లంఘనలు జరిగినా పేటీఎం బ్యాంక్‌కు ఇంత సుదీర్ఘంగా సడలింపులు ఎందుకు ఇచ్చారన్నారు. మనీలాండరింగ్ ఆరోపణలపై ఈడీ ఇప్పటి వరకు ఏం చర్యలు తీసుకుంది.. పీఎం కేర్ ఫండ్, బీజేపీకి ఎంత పేటీఎం విరాళం ఇచ్చిందని నిలదీశారు.ఇదిలా ఉండగా.. ఆర్‌బీఐ పేటీఎం బ్యాంక్లో రూ.వందలకోట్ల లావాదేవీలపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఫిబ్రవరి 29 నుంచి పేటీఎం పేమెంట్ బ్యాంక్ సేవలను ఆర్‌బీఐ నిలిపివేసింది. రిజర్వ్ బ్యాంక్ నిషేధం నేపథ్యంలో పేటీఎం షేర్లు 40శాతం నష్టపోయాయి. పేటీఎం కేవైసీలో రిజర్వ్ బ్యాంక్ అనేక అవకతవకలను గుర్తించింది. లక్షల



మంది కస్టమర్ల కేవైసీని పేటీఎం చేయలేదని ఆర్‌బీఐ పేర్కొంది. లక్షల ఖాతాల పాన్ ధ్రువీకరణ జరుగలేదని.. చాలా మంది కస్టమర్లకు ఒకే పాన్ కార్డ్ ఉపయోగించిందని.. రిజర్వ్ బ్యాంకుకు ఆ సంస్థ పలుమార్లు తప్పుడు సమాచారం ఇచ్చినట్లుగా ఆరోపించింది.

# వాహనాల రిజిస్ట్రేషన్ నెంబర్‌లో టీజీగా మార్చుకోవాలా?

## అధికారులు ఏమంటున్నారంటే..?




వాహనాల రిజిస్ట్రేషన్‌కు ఉపయోగించే టీఎస్ స్థానంలో టీజీగా మార్చేందుకు రేవంత్ రెడ్డి సర్కారు కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపింది. ప్రస్తుతం రిజిస్ట్రేషన్‌కు వినియోగిస్తున్న టీఎస్ అక్షరాల స్థానంలో ఇకపై టీజీని వినియోగించనున్నారు. ఈ నిర్ణయంతో అందరూ అయోమయానికి గురవుతున్నారు. అందరిలో తమ వాహనాల రిజిస్ట్రేషన్ నంబర్‌లో టీజీగా మార్చుకోవాలా? అనే అనుమానం తలెత్తుతున్నది. అయితే, ప్రస్తుతం ఉన్న వాహనాల నంబర్ల ప్లేట్లను మార్చుకోవాల్సిన అవసరం లేదని అధికార వర్గాలు పేర్కొన్నాయి.ప్రభుత్వం జీవో ఇచ్చిన తర్వాత కొత్తగా వాహనాలకు మాత్రమే టీజీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయను న్నారు. ప్రభుత్వం జీవో జారీ చేసిన తర్వాత అప్పటి నుంచి కొత్తగా రిజిస్టేషన్ అయ్యే వాహనాలకు టీజీ కేటాయించే అవకాశం ఉంటుంది. గతంలోనూ రాష్ట్ర విభజన సమయంలోనూ ఏపీ స్థానంలో టీఎస్ మార్చు కోవాల్సిన అవసరం రాలేదు. అక్కడి రిజిస్ట్రేషన్ అయిన వాహనాలను యథావిధిగా కొనసాగాయి. ప్రస్తుతం అదే పద్ధతి కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ జీవో వచ్చిన తర్వాత నుంచి రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాలకు మాత్రమే టీజీ ఉంటుందని, అలా కాకుండా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత టీఎస్ పేరుతో ఉన్న వాహనాల నెంబర్ ప్లేట్లు మార్చాలంటే పెద్ద తలనొప్పిగా మారుతుందని అధికారులు పేర్కొంటున్నారు.

లక్షల వాహనాలు ఉంటాయని, అవన్నీ మార్చాలంటే కష్టమని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతానికి అయితే టీఎస్ నెంబర్ ప్లేట్లను టీజీగా మార్చుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేస్తున్నారు. బయట ప్రచారం జరుగుతున్నట్లు టీఎస్ నంబర్ ప్లేట్లను టీజీగా మార్చుకోవాల్సిన అవసరరం లేదని, మార్చుకోవాల్సిన అవసరం ఏదైనా ఉంటే అధికారికంగా ప్రకటిస్తామని, అప్పటి వరకు వాహనదారులు ఎవరూ తమ నెంబర్ ప్లేట్లను టీజీగా మార్చుకోవద్దని అధికారులు సూచిస్తున్నారు.

# రెండో టెస్టులో ఇంగ్లండ్‌పై టీమిండియా ఘన విజయం



వైజాగ్ టెస్టులో టీమిండియా అదరగొట్టింది. హైదరాబాద్ లో ఎదురైన ఓటమికి ప్రతీకారం తీర్చుకుంది. ఇంగ్లండ్‌పై 106 పరుగులు తేడాతో ఘన విజయం సాధించింది. 399 పరుగుల లక్ష్య ఛేదనలోనాలుగో రోజు ఇంగ్లండ్ 292 పరుగులక ఆలౌటైంది. జస్ ప్రీత్ బుమ్రా, రవి చంద్రన్ చెరో మూడు వికెట్లు తీసి ఇంగ్లండ్ నడ్డి విరిచారు. దీంతో ఐదు టెస్టుల సిరీస్ 1-1తో సమమైంది. మూడో టెస్టు ఫిబ్రవరి 15న రాజ్‌కోట్‌లో జరగనుంది. విశాఖపట్నం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టీమిండియా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. యశస్వి జైస్వాల్ డబుల్ సెంచరీ ఆధారంగా టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 396 పరుగులు చేసింది. జైస్వాల్ కెరీర్‌లో ఇదే తొలి డబుల్ సెంచరీ. అనంతరం ఇంగ్లండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 253 పరుగులు మాత్రమే చేయగలిగింది. జస్ప్రీత్ బుమ్రా 6 వికెట్లు తీసి ఇంగ్లండ్ ను కుప్పకూల్చాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లో టీమిండియా 255 పరుగులకు ఆలౌటైంది. శుభ్‌మన్ గిల్ సెంచరీ మినహా మరే బ్యాటర్ చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్ లో బాగానే ఆడింది. అయితే భారత స్పిన్నర్ల ముందు నిలవలేకపోయింది. బెన్ డకెట్‌ను అశ్విన్ అవుట్ చేయగా, ఆ తర్వాత రెండో రోజు రెహాన్ అహ్మద్‌ను ఔట్ చేయడం ద్వారా అక్షర్ ఇంగ్లండ్ ను రెండో దెబ్బ కొట్టాడు. ఓలీ పోప్ అశ్విన్, జో రూట్ అశ్విన్ స్పిన్ మాయాజాలానికి చిక్కారు. ఇక ఇంగ్లండ్ తరుపున అద్భుతంగా బ్యాటింగ్ చేస్తున్న జాక్ క్రౌలీ హాఫ్ సెంచరీ పూర్తి చేసినా కుల్దీప్ యాదవ్ దెబ్బకు బలి అయ్యాడు. ఇక ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తన వికెట్ ను టీమిండియాకు బహుమతిగా ఇచ్చాడు. శ్రేయాస్ అయ్యర్ వేసిన డైరెక్ట్ త్రోతో అతను రనౌట్ అయ్యాడు. చివర్లో బెయిర్‌స్టో, హార్ట్లీ, షోయబ్ బషీర్‌లను అవుట్ చేయడం ద్వారా బుమ్రా ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌ను ముగించాడు. టీమిండియా బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్ బ్యాట్‌తో విఫలమైనా.. ఫీల్డింగ్‌లో మాత్రం అదరగొడుతున్నాడు. వైజాగ్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఇప్పటికే సూపర్ రన్నింగ్ క్యాచ్ పట్టిన శ్రేయాస్.. అద్భుత త్రోతో కీలక ఆటగాడిని రనౌట్ చేశాడు. ఆర్ అశ్విన్ వేసిన 53వ ఓవర్ 4వ బంతి బెన్ ఫోక్స్ బ్యాట్ ఇన్‌సైడ్ ఎడ్జ్ తీసుకుని స్క్వేర్ లెగ్ వైపు వెళ్లింది. నాన్ స్ట్రైకర్ బెన్ స్టోక్స్ సింగిల్ కోసం ప్రయత్నించగా.. మిడ్ వికెట్ నుంచి పరుగెత్తుకుంటూ వచ్చిన శ్రేయాస్ డైరెక్ట్ హిట్‌తో రనౌట్ చేశాడు. దాంతో స్టోక్స్ నిరాశగా పెవిలియన్ చేరాడు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో ప్రమాదకరంగా మారుతున్న ఓపెనర్ జాక్ క్రాలే (76)ను అద్భుత క్యాచ్‌తో శ్రేయాస్ అయ్యర్ పెవిలియన్ చేర్చాడు. అక్షర్ పటేల్ బౌలింగ్‌లో క్రాలే షాట్ ఆడగా.. బంతి గాల్లోకి లేచింది. బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో ఫీల్డింగ్ చేస్తున్న శ్రేయాస్.. వెనక్కి పరిగెత్తి డైవ్ చేసి మరీ బంతిని అందుకున్నాడు. విశాఖ టెస్ట్ మ్యాచ్‌లోశ్రేయాస్ రెండు ఇన్నింగ్స్‌లో కలిపి 56 (27, 29) పరుగులు మాత్రమే చేసిన విషయం తెలిసిందే.

# మూడో టెస్టుకు విరాట్ కోహ్లీ దూరం!

వ్యక్తిగత కారణాలతో ఇంగ్లండ్‌తో తొలి రెండు టెస్టులకు దూరమైన టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ.. సిరీస్ మొత్తానికి దూరమవుతాడనే వార్తలు సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. ప్రస్తుతం విశాఖలో రెండో టెస్ట్ జరుగుతుండగా.. ఫిబ్రవరి 15 నుంచి రాజ్‌కోట్‌లో మూడో మ్యాచ్ ఆరంభం కానుంది. రాజ్‌కోట్ టెస్టుకు కూడా విరాట్ దూరమవుతాడని సమాచారం తెలుస్తోంది. అయితే ఇందులో ఎంత వాస్తవం ఉందో తెలియాల్సి ఉంది. తాజా నివేదికల ప్రకారం.. భారత క్రికెట్ నియంత్రణ బోర్డు (బీసీసీఐ)కు విరాట్ కోహ్లీ ఇప్పటివరకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదట. మూడో టెస్టుకు తాను అందుబాటులో ఉంటానో లేదో ఇంకా చెప్పలేదట. విరాట్ మళ్లీ తండ్రి కాబోతున్నాడని, ప్రస్తుతం అతను విదేశాల్లో ఉన్నాడని ఓ స్పోర్ట్స్ ఛానెల్ పేర్కొంది. దాంతో విరాట్ రాజ్‌కోట్ టెస్టు ఆడతాడా? లేదా? అనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. అయితే రాజ్?కోట్ వేదికగా మూడో టెస్టుకు విరాట్ అందుబాటులో ఉండే అవకాశం ఉందని బీసీసీఐ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఈ విషయంపై ఒకటి రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అనుష్క శర్మ గర్భవతిగా ఉన్న కారణంగానే ఇంగ్లండ్ సిరీస్‌కు విరాట్ కోహ్లీ అందుబాటులో లేనట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని దక్షిణాఫ్రికా మాజీ ఆటగాడు, ఆర్సీబీ మాజీ ప్లేయర్ ఏబీ డివిలియర్స్ ధృవీకరించాడు. విరాట్ మాత్రం ఈ విషయాన్ని ఎక్కడా చెప్పలేదు. ఇక ఇంగ్లండ్‌తో మిగిలిన మూడు టెస్టులకు భారత జట్టును బీసీసీఐ వచ్చే 3-4 రోజుల్లో ప్రకటించే ఛాన్స్ ఉంది. విరాట్ స్థానంలో రజత్ పాటిదార్ ఎంపికయిన విషయం తెలిసిందే.

# దిగ్గజాలను అధిగమించిన రవిచంద్రన్ అశ్విన్!



టీమిండియా వెటరన్ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అరుదైన ఘనత సాధించాడు. ఇంగ్లండ్‌పై టెస్టు క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా యాష్ రికార్డులకెక్కాడు. వైజాగ్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో ఓలీ పోప్‌ను ఔట్ చేసిన అశ్విన్.. ఈ అరుదైన ఘనతను అందుకున్నాడు. ఇప్పటివరకు ఇంగ్లండ్‌పై అశ్విన్ 96 వికెట్లు పడగొట్టాడు. అంతకముందు ఈ రికార్డు భారత మాజీ లెగ్ స్పిన్నర్ భగవత్ చంద్రశేఖర్ పేరిట ఉంది. భగవత్ చంద్రశేఖర్ 1964-79 మధ్య ఇంగ్లండ్‌పై టెస్టుల్లో 95 వికెట్లు పడగొట్టాడు. 45 ఏళ్ల పాటు ఈ రికార్డు చంద్రశేఖర్ పేరుపై ఉండగా.. తాజాగా రవిచంద్రన్ అశ్విన్ బ్రేక్ చేశాడు. ఈ జాబితాలో అనిల్ కుంబ్లే (92), బిషన్ సింగ్ బేడీ (85), కపిల్ దేవ్ (85), ఇషాంత్ శర్మ (67) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఈ మ్యాచ్‌లో అశ్విన్ మరో వికెట్ పడగొడితే.. టెస్టు క్రికెట్‌లో 500 వికెట్లు సాధించిన క్లబ్‌లో చేరుతాడు. అశ్విన్ భారత జట్టులో బంతితోనే కాకుండా బ్యాట్‌తో కూడా కీలక సభ్యుడిగా ఉన్నాడు. 2021లో చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో యాష్ సెంచరీ బాదాడు. ఉప్పల్ టెస్టులో ఆరు వికెట్లు తీసిన ఆర్ అశ్విన్.. వైజాగ్ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో పెద్దగా ప్రభావం చూపలేకపో యాడు. 12 ఓవర్లలో 61 పరుగులు ఇచ్చి.. ఒక్క వికెట్ కూడా తీయలేదు. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం తన మాయాజాలం చూపాడు. మూడో రోజు బెన్ డకెట్ (28)ను ఔట్ చేసిన అశ్విన్.. నాలుగో రోజు రెండు కీలక వికెట్లు పడగొట్టి భారత్‌ను పోటీలోకి తెచ్చాడు. ప్రమాదకరమైన ఓలీ పోప్ (23), జో రూట్ (16)లను యాష్ పెవిలియన్ చేర్చాడు. యాష్ మరో వికెట్ తీయాలని ఫాన్స్ కోరుకుంటున్నారు.

# శ్రేయస్ అయ్యర్ .. ఇక కష్టమే!

## మాజీ క్రికెటర్ ఆసక్తికర వ్యాఖ్యలు



సీనియర్ ప్లేయర్స్ ఛెతేశ్వర్ పుజారా, అజింక్య రహానే టెస్ట్ జట్టులో ఉండటంతో.. మొన్నటివరకూ శ్రేయస్ అయ్యర్‌కు టీమిండియాకు ఆడే అవకాశాలు పెద్దగా రాలేదు. ఒకవేళ వచ్చినా 1-2 మ్యాచులకే పరిమితం అయ్యాడు. సీనియర్లు ఇద్దరు ఫామ్ కోల్పోయిన నేపథ్యంలో శుభ్‌మన్ గిల్, శ్రేయాస్ అయ్యర్‌లకు సెలక్టర్లు అవకాశం ఇచ్చారు. మిడిలార్డర్‌లో జట్టును ఆదుకుంటారని ఆశిస్తే.. వరుసగా విఫలం అయ్యారు. ఎట్టకేలకు గిల్ ఇంగ్లండ్‌తో రెండో టెస్టులో సెంచరీ చేయగా.. శ్రేయస్ మాత్రం పేలవ ఫామ్ కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఇంగ్లండ్‌తో చివరి మూడు టెస్టులకు అతడిని ఎంపిక చేయడం కష్టమేనని మాజీ క్రికెటర్లు అంటున్నారు. ఇంగ్లండ్‌తో తొలి టెస్టులో శ్రేయస్ అయ్యర్ 35, 13 పరుగులు చేశాడు. రెండో టెస్టులో 29, 27 పరుగులు చేశాడు. శుభారంభాలను శ్రేయస్ మరోసారి సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ఓవైపు కుర్రాడు యశస్వి జైస్వాల్ సెంచరీ, హాఫ్ సెంచరీలు బాదుతుంటే.. సీనియర్ అయిన శ్రేయస్ ఫిఫ్టీ మార్క్ కూడా అందుకోలేకపోతున్నాడు. చివరిసారిగా అతడు 2022 డిసెంబర్‌లో హాఫ్ సెంచరీ చేశాడు. శ్రేయస్ ఫామ్‌పై భారత మాజీ పేసర్ జహీర్ ఖాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఫామ్ ఎంత కీలకమో శ్రేయస్ ఇప్పుడు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని, జట్టుతో పాటు అతడికీ ఫామ్ చాలా ముఖ్యం అని జహీర్ పేర్కొన్నాడు. 'ఫామ్ ఎంత కీలకమో శ్రేయస్ అయ్యర్ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. జట్టుతో పాటు అతడికీ ఫామ్ చాలా ముఖ్యం. ఇప్పటికే చాలాసార్లు అవకాశాలు వచ్చాయి. ఒక్క మంచి ఇన్నింగ్స్ ఆడలేదు.

# ఈ ఫ్యుయల్ క్రెడిట్ కార్డుతో బెస్ట్ క్యాష్ బ్యాక్

కరోనా తర్వాత ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఒక మోటార్ బైక్ లేదా




స్కూటర్.. ఉన్నతాదాయ వర్గాల వారు కార్లు వాడుతున్నారు. పెట్రోల్ ధరలు భగభగమంటున్నాయి. ఈ తరుణంలో నెలవారీ ఆదాయంలో వెహికల్ పెట్రోల్ బిల్లు భారీగా ఉంటుంది. కార్లు నడిపే వారి పెట్రోల్ బిల్లు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు ఉంటుంది. ఇటువంటి వారి కోసం పలు బ్యాంకులు.. కేంద్ర చమురు సంస్థలతో కలిసి కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డులు జారీ చేస్తున్నాయి. అటువంటి వాటిల్లో బీపీసీఎల్ ఎస్బీఐ ఒక్టేన్ క్రెడిట్ కార్డు.. ఫ్యుయల్ స్పెండింగ్ మీద రివార్డు పాయింట్లు.. గ్రాసరీ కొనుగోళ్లపై రివార్డు పాయింట్లు పొందొచ్చు. ఈ బీపీసీఎల్ ఎస్బీఐ క్రెడిట్ కార్డు గురించి తెలుసుకుందామా.. ! బీసీసీఎల్.. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పెట్రోల్ బంకుల వద్ద పెట్రోల్ కొనుగోళ్లపై 7.25 శాతం రివార్డు రేట్ లభిస్తుంది. బీపీసీఎల్ పెట్రోల్ పంపుల వద్ద పెట్రోల్ కొనుగోలుతోపాటు భారత్ గ్యాస్ యాప్ నుంచి ఎల్పీజీ (వంట గ్యాస్) సిలిండర్ బుక్ చేసుకున్నా ఈ రివార్డు పాయింట్లు లభిస్తాయి.

### పెట్రోల్ పై రివార్డు పాయింట్లు ఇలా..

పెట్రోల్ మీద రూ.100కి 25 రివార్డు పాయింట్లు (6.25శాతం) లభిస్తాయి. ఒకశాతం ఫ్యుయల్ సర్ చార్జీ మాఫీ (ఒకసారి రూ.500-4000 మధ్య పెట్రోల్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది). నెలకు ఫ్యుయల్ సర్ చార్జి గరిష్టంగా రూ.100 మాఫీ అవుతుంది.ఒకసారి రూ.10 వేల విలువైన పెట్రోల్ కొనుగోలుపై గరిష్టంగా 2500 రివార్డు పాయింట్లు లభిస్తాయి.

### ఇతర రివార్డు పాయింట్లు

డైనింగ్, డిపార్ట్ మెంటల్ స్టోర్స్, గ్రాసరీస్, మూవీ టికెట్ల కొనుగోళ్లపై 2.50 శాతం రివార్డు రేట్ లభిస్తుంది. వీటిపై రూ.100 చొప్పున స్పెండింగ్ మీద 10 రివార్డు పాయింట్లు లభిస్తాయి. నెలలో గరిష్టంగా రూ.30 వేల ఖర్చుపై 7500 రివార్డు పాయింట్లు పొందొచ్చు.ఎలక్ట్రిసిటి బిల్లు, ఇన్సూరెన్స్ ప్రీమియం పేమెంట్స్ మీద రూ.100కు ఒక రివార్డు పాయింట్లు లభిస్తాయి.ఏడాదిలో రూ.3 లక్షలు ఖర్చు చేస్తే రూ.2000 విలువైన గిఫ్ట్ ఓచర్ లభిస్తుంది. ఆదిత్యా బిర్లా, యాత్ర, అర్బన్ లాడర్, హుష్ పప్పీస్, బాటా నుంచి ఈ గిఫ్ట్ ఓచర్లు లభిస్తాయి. ఏడాదిలో దేశీయ విమానాశ్రయ లాంజ్ ల్లోకి నాలుగు కాంప్లిమెంటరీ లాంజ్ విజిట్స్. ఫ్రాడ్ మీద రూ.లక్ష వరకు ఇన్సూరెన్స్ కవరేజీ. 18 ఏండ్ల పై చిలుకు వయస్సు గల కుటుంబ సభ్యులకు ఫ్రీ యాడ్ ఆన్ కార్డు.

### చార్జీలు.. ఫీజులు ఇలా

బీపీసీఎల్ ఎస్బీఐ ఒక్టేన్ క్రెడిట్ కార్డుపై వార్షిక ఫీజు రూ.1499. 18 శాతం జీఎస్టీ అదనం. అంటే రూ.1768 వార్షిక ఫీజు పే చేయాలి. ఏటా రూ.2 లక్షలు ఖర్చు చేస్తే వార్షిక ఫీజు రాయితీ లభిస్తుంది. రివార్డు రీడిమ్షన్ ఫీజు రూ.99 ప్లస్ 18 శాతం జీఎస్టీ మొత్తం రూ.116 పే చేయాల్సి ఉంటది. రెంటల్ పేమెంట్స్ మీద ప్రాసెసింగ్ ఫీజు రూ.99 ప్లస్ 18 శాతం జీఎస్టీ వర్తిస్తుంది.

# గృహ రుణంపై రూ.4 లక్షలు ఆదా...



సురేష్ రెండేండ్ల క్రితం హౌజింగ్ లోన్ తీసుకున్నాడు. అయితే తీసుకున్నప్పట్నుంచి ఇల్లు కొన్నానన్న ఆనందమే లేకుండాపోయింది. గరిష్ఠంగా 20 ఏండ్లకుపైగా టెన్యూర్ ఎంచుకోవడంతో నెలనెలా చెల్లించాల్సిన ఈఎంఐ భారం కొండలా పెరుగుతున్నదిమరి. 7 నుంచి సుమారు 9.5 శాతానికి ఇంట్రెస్ట్ రేట్లు పెరగడంతో నెలకు రూ.7-8 వేలు అదనంగా చెల్లించాల్సి వస్తోంది.సురేష్ స్నేహితుడు సూరజ్ పరిస్థితి కాస్త భిన్నం. అతను ముందుగా డౌన్ పేమెంట్ కొంచెం ఎక్కువ చేయడంతో లోన్ టెన్యూర్ 15 ఏండ్లకే పరిమితమైంది. కాకపోతే ఈఎంఐ చెల్లించే సమయం మాత్రం తనకు తెలియకుండానే మరో మూడేండ్లు పెరిగిపోయింది. ఏమాత్రం రివ్యూ చేసుకోని తనకు ఈ మధ్య హౌజింగ్ లోన్ స్టేట్మెంట్ చూసుకునేసరికి దిమ్మ తిరిగిపోయింది. ఈ రెండేండ్లూ కట్టిన డబ్బంతా వడ్డీరేట్ల పెంపుతో హారతి కర్పూరమైందని మొత్తుకోవాల్సిన దుస్థితి నెలకొన్నదిప్పుడు.పై రెండు కేసుల్లో పరిస్థితి దాదాపూ ఒక్కటే. ఒకరికి చెల్లించే సమయం (టెన్యూర్) పెరిగితే, మరొకరికి ఈఎంఐ భారం ఎగిసింది. సింపుల్‌గా చెప్పాలంటే రూ.50 లక్షల లోన్‌పై 20 ఏండ్ల టెన్యూర్ ఉన్న వాళ్లకు నెలనెలా పడిన అధిక భారం సుమారు రూ.7,800. ఇక పెరిగిన మొత్తం వడ్డీ భారం సుమారు రూ.19 లక్షలు. ఇంకొన్ని సందర్భాల్లో చెల్లించాల్సిన టెన్యూర్ 7-8 ఏండ్లు పెరిగిన దాఖలాలూ ఉన్నాయి.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) ఈసారి అం దరినీ ఆశ్చర్యపరిచింది. వడ్డీరేట్ల పెంపునకు కాస్త విరామం ఇచ్చింది. కనీసం పావుశాతం వడ్డీరేట్ల పెంపైనా ఉండొచ్చని అంతా భావించినప్పటికీ.. మానిటరీ పాలసీ కమిటీ మాత్రం యథాతథ స్థితికే ఓటేసింది. అయితే వరుసగా ఆరుసార్లు 250 బేసిస్ పాయింట్ల మేర వడ్డీరేటును పెంచుకుంటూ వచ్చిన ఆర్బీఐ.. ఈసారి ఎలాంటి పెంపూ లేకుండా చేయడం ఊరటనిచ్చే అంశమా?.. మనం సంబరపడిపో దామా?.. లేదా ప్లానింగ్‌కు ఏదైనా అవకాశం ఉందా?.. వడ్డీ భారాన్ని తగ్గించుకునేందుకున్న అవకాశాలేంటో చూద్దాం.

### బాదుడు ఆగలేదు..

ప్రస్తుతానికి వడ్డీ పెరుగుదలకు బ్రేక్ పడినప్పటికీ, ఇది పూర్తిగా ఆగిపోయిందని కచ్చితంగా చెప్పలేం. ఎందుకంటే ద్రవ్యోల్బణం కొద్దిగా అదుపులోకి వచ్చిందని మానిటరీ పాలసీ సభ్యులు భావించినందుకే వడ్డీరేట్ల పెంపునకు విరామం లభించింది. కానీ.. ద్రవ్యోల్బణం మరే కారణం (ముడి చమురు ధరలు పెరగడం, వర్షాభావ పరిస్థితులు) చేతనైనా పెరిగితే మళ్లీ ఈ వడ్డింపులు తప్పవు. అయితే ప్రస్తుతానికి రేట్ల పెంపు విషయం గురించి గాబరా పడకుండా ఏం చేయాలనే అంశంపై ఒక స్పష్టతకు రావడం మంచిది.

### మీరు చెల్లిస్తున్న వడ్డీ ఎంత?

తాజా ఆర్బీఐ లెక్కల ప్రకారం షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకుల వెయిటెడ్ యావరేజ్ లెండింగ్ రేటు 9.67 శాతానికి చేరింది. జనవరిలో ఇది 9.58 శాతమే. దీన్నిబట్టి లెక్కిస్తే మనం దాదాపుగా 10 శాతం వడ్డీని చెల్లిస్తున్నాం. కోవిడ్‌కు ముందు కూడా ఈ స్థాయి వడ్డీని మనం కట్టలేదన్నది గమనార్హం. ఇంట్రెస్ట్ రేట్లు బాగా తగ్గాయంటూ ఆత్రంగా లోన్ తీసుకున్న చాలా మందికి ఇది గట్టి దెబ్బే. సాధారణంగా వడ్డీరేట్ల పెంపు బెంచ్‌మార్క్ రెజిమ్ ఆధారంగా ఉంటుంది. ఒకవేళ ఈ మధ్యే మీరు కొత్తగా రుణం తీసుకుంటే మీరు ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లింక్డ్ రేటు (ఈబీఎల్‌ఆర్/కొత్త విధానం) పరిధిలోకి వచ్చి ఉంటారు. రెపోరేటు పెరిగిన తక్షణమే ఈఎంఐ భారం కూడా అదేస్థాయిలో ఉంటుంది. అయితే మార్జినల్ కాస్ట్ ఫండింగ్ లెండింగ్ రేటు (ఎంసీఎల్‌ఆర్/పాత విధానం) ఆధారిత రుణాల్లో మాత్రం పెంపు భారం కాస్త తక్కువగా ఉంది. రెపోరేటు ఈమధ్య పెరిగిన క్రమంలో ఈబీఎల్‌ఆర్ 1.4 శాతం పెరుగగా, ఎంసీఎల్‌ఆర్ 1.35 శాతమే పెరిగింది.

### ఎలా ప్రయోజనం పొందవచ్చు?

ఇప్పుడున్న ఈబీఎల్‌ఆర్ ఆధారిత రేటు కంటే ఎంసీఎల్‌ఆర్, బీపీఎల్‌ఆర్ పద్ధతుల్లోనే వడ్డీరేట్లు కాస్త తక్కువగా ఉన్నాయి. ఇంకా సింపుల్‌గా చెప్పాలంటే.. ఈ ప్రైమ్ లెండింగ్ రేట్లను ఆధారంగా తీసుకునే వడ్డీరేట్ల పెంపుంటుంది. ఇవన్నీ రెపోరేటుకు లింకై ఉంటాయి. ఇంట్రెస్ట్ రేట్లు పెరగగానే, వీళ్ల మార్జిన్లు కూడా యాడైపోయి మీ లోన్ రేట్లు కూడా పెరిగిపోతాయి. ప్రస్తుతానికి ఎంసీఎల్‌ఆర్, బీపీఎల్‌ఆర్ విధానంలో రేట్లు కాస్త లాభంగా కనిపిస్తున్నప్పటికీ, వడ్డీరేట్లు తగ్గుతున్నప్పుడు మాత్రం ఈబీఎల్‌ఆర్ విధానం బెస్ట్ అనిపిస్తోంది. కాబట్టి మీరు ఏ విధానానికి లింకై ఉన్నారో ముందుగా మీ బ్యాంకులో చెక్ చేసుకోండి. ఆపై లాభదాయకంగా ఉన్న విధానంలోకి మారిపోండి. అయితే మీ బ్యాంకర్ ఇందుకు ఒప్పుకుంటారా?.. లేదా?.. అనేది కూడా చూసుకోండి.

ఒకవేళ ఇతర బ్యాంకుల్లో వడ్డీ తక్కువగా ఉంటే రుణాన్ని అందులోకి బదిలీ చేసుకోండి.

మీ సిబిల్ స్కోర్ అద్భుతంగా ఉండి, ఎలాంటి డిఫాల్ట్స్ లేకుండా ఉన్నారంటే మీకు ఇంకా తక్కువ వడ్డీకే లోన్లు లభించే అకాశాలున్నాయి.

మీరు తక్కువ ధరలో ఏవైనా ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేసి ఉంటే వాటిని క్యాన్సిల్ చేసి హౌజింగ్ లోన్ ప్రిన్సిపల్ పార్ట్ పేమెంట్ చేయడం చాలా ఉత్తమం.

వడ్డీరేటు అర శాతం తగ్గితే లాభం ఇది..

9.75 శాతం వడ్డీతో

రుణం : రూ.50 లక్షలు
కాలపరిమితి : 20 ఏండ్లు
ఈఎంఐ : రూ.47,426
వడ్డీ భారం : రూ.63,82,202
మొత్తం : రూ.1,13,82,202

**9.25 శాతం వడ్డీతో**

రుణం : రూ.50 లక్షలు
కాలపరిమితి : 20 ఏండ్లు
ఈఎంఐ : రూ.45,793
వడ్డీ భారం : రూ.59,90,402
మొత్తం : రూ.1,09,90,402

# ఎఫ్-2 కాంబోలో అనిల్ రావిపూడి కొత్త చిత్రం



దర్శకుడు అనిల్ రావిపూడి మరోమారు తన పాత కాంబోనో రాబోతున్నాడు. బాలకృష్ణ తో 'భగవంత్ కేసరి' అనే విజయవంతమైన సినిమా చేసాడు. తరువాత అనిల్ రావిపూడి ఎవరితో చేస్తున్నాడనే విషయంపై ఇప్పుడు ఒక క్లారిటీ వచ్చింది. తన తదుపరి సినిమా వెంకటేష్ కథానాయకుడిగా చేస్తున్నాడు అని తెలిసింది. అయితే ఇందులో ఇంకొక కథానాయకుడిగా వరుణ్ తేజ్ కూడా నటిస్తున్నాడని అంటున్నారు. అయితే ఈ సినిమా మాత్రం 'ఎఫ్ 2' సినిమాకి సీక్వెల్ మాత్రం కాదంటున్నారు. ఎందుకంటే ఇంతకు ముందు వెంకటేష్, వరుణ్ తేజ్ ఇదే అనిల్ రావిపూడి దర్శకత్వంలో 'ఎఫ్ 2' అనే సినిమాలో నటించారు అది చాలా పెద్ద హిట్ అయిన విషయం కూడా తెలిసిందే. ఆ తరువాత ఆ సినిమాకి సీక్వెల్ గా 'ఎఫ్ 3' కూడా వచ్చింది కానీ, అది 'ఎఫ్ 2' అంత విజయవంతం కాలేదు. ఇప్పుడు మళ్ళీ వెంకటేష్, వరుణ్ తేజ్ అనగానే ఆ సినిమాలకి సీక్వెల్ గా ఉంటుంది అని అనుకుంటున్నారు, కానీ ఇది పూర్తిగా దానికి భిన్నమైన కథ అని తెలిసింది. అందుకే ఆ సినిమాకి ఇది సీక్వెల్ కాదు అని అంటున్నారు. ఈ సినిమాకి కూడా దిల్ రాజు నిర్మాత అనే తెలిసింది. వెంకటేష్ తాజా చిత్రం 'సైంధవ్' సంక్రాంతికి విడుదలైంది, బాక్స్ ఆఫీస్ దగ్గర డిజాస్టర్ కూడా అయిన విషయం తెలిసిందే. ఇంకో పక్క వరుణ్ తేజ్ కి కూడా ఈమధ్య కాలంలో సరైన హిట్ సినిమా లేదు. ఇప్పుడు ఈ ఇద్దరికీ అనిల్ రావిపూడి ఈ సినిమాతో ఒక మంచి విజయం అందిస్తాడని అనుకుంటున్నారు. ఈసారి సంగీత దర్శకుడిగా భీమ్స్ సిసిరోలియో ని తీసుకుంటున్నట్టుగా సమాచారం.

# నటి శ్రీదేవి మృతిపై నకిలీ పత్రాలు

## యూట్యూబర్‌పై సిబిఐ ఛార్జిషీటు



అలనాటి అందాల తార శ్రీదేవి మృతిపై నకిలీ పత్రాలు సృష్టించిన ఓ యూట్యూబర్‌పై ఛార్జిషీట్ దాఖలు చేసినట్లు సీబీఐ అధికారులు తాజాగా వెల్లడించారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌కు చెందిన దీప్తి అనే మహిళ తాను సోషల్ మీడియాలో ప్రమోట్ అయ్యేందుకు శ్రీదేవి మృతి అంశాన్ని వాడుకున్నట్లు తెలిపారు.శ్రీదేవి మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ దీప్తి.. సామాజిక మాధ్యమాల్లో అనేక చర్చలు జరిపింది. ఆ సందర్భంగా ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసింది. శ్రీదేవి మరణంపై తాను సొతంగా విచారణ జరిపినట్లు తెలిపింది. అందులో యూఏఈ, భారత్ ప్రభుత్వాలు నిజాలను దాచి పెట్టాయని ఆరోపించింది. తన వాదనలకు బలం చేకూర్చేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ లేఖలతోపాటు, సుప్రీంకోర్టు, యూఏఈ ప్రభుత్వ డాక్యుమెంట్లను చూపించింది. దీంతో దీప్తిపై ముంబైకి చెందని న్యాయవాది చాందినీ షా.. సీబీఐకి ఫిర్యాదు చేశారు. ఆమె చూపిన పత్రాలన్నీ నకిలీవని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదులో దీప్తి లాయర్ భరత్ సురేశ్ కుమార్ పేరును కూడా చేర్చారు. దీంతో రంగంలోకి దిగిన సీబీఐ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ఈ దర్యాప్తులో దీప్తి చూపిన ప్రధాని, రక్షణ మంత్రి లేఖలు నకిలీవని నిర్ధారించారు. ఈ మేరకు ఆమెపై ఛార్జిషీట్ దాఖలు చేశారు. మరోవైపు సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేయడంపై దీప్తి స్పందించారు. తన వాంగ్మూలం నమోదు చేయకుండా సీబీఐ ఛార్జిషీటు దాఖలు చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా తనపై మోపిన అభియోగాలకు సంబంధించిన సాక్ష్యాలను కోర్టుకు అందజేస్తానని చెప్పారు. కాగా, ఈ అంశంలో దీప్తిపై గతేడాది సీబీఐ అధికారులు కేసు నమోదుచేశారు. డిసెంబరు 2న భువనేశ్వర్‌లోని ఆమె నివాసంలో సోదాలు నిర్వహించిన అధికారులు.. దీప్తి ఫోన్, ల్యాప్‌టాప్ సహా పలు డిజిటల్ పరికరాలను సీబీఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నటి శ్రీదేవి మరణంపై దీప్తి చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, నకిలీ పత్రాలు సృష్టించారని కోర్టుకు సమర్పించిన నివేదికలో సీబీఐ పేర్కొంది. 2018 ఫిబ్రవరిలో శ్రీదేవి దుబాయ్‌లో మృతి చెందిన సంగతి తెలిసిందే.

# విశ్వంభరలో చిరు సరసన త్రిష



మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'విశ్వంభర'. పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న ఈ సినిమాకు బింబిసార' ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహిస్తున్నాడు. సోషియో ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో ఈ మూవీ తెరకెక్కుతుండగా యువీ క్రియేషన్స్ సంస్థ సుమారు రూ. 200 కోట్లతో బ్జడెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తుంది. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం ఎం కీరవాణి సంగీతం అందిస్తుండగా ఈ చిత్రాన్ని 2025 సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇక ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. తాజాగా ఈ మూవీ షూటింగ్‌లో చిరంజీవి కూడా జాయిన్ అయ్యాడు. ఇక ఈ సినిమా కోసం చిరంజీవి ఫిజికల్‌గా ఫిట్‌గా తయారయ్యారు. దీనికి సంబంధించి ఇటీవల ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన జిమ్ వీడియో వైరల్‌గా మారింది. ఇదిలావుంటే ఈ సినిమాకు సంబంధించి సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ మూవీలో కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిష హీరోయిన్‌గా నటిస్తున్నట్లు చిత్రయూనిట్ తెలిపారు. ఇక 'విశ్వంభర' షూటింగ్‌లో చిరంజీవితో పాటు త్రిష కూడా జాయిన్ అయినట్లు వెల్లడించారు. 18ఏళ్ల క్రితం చిరంజీవితో 'స్టాలిన్' సినిమాలో నటించింది త్రిష. మళ్లీ ఇన్నాళ్లకు మెగాస్టార్‌తో జతకట్టనుంది. మెగా అభిమానులకు ఇది నిజంగా శుభవార్తే.

# గ్రామీ అవార్డులు గెల్చుకున్న భారతీయులు

## శంకర్ మహదేవన్, జాకీర్ హుస్సేన్‌లకు అవార్డులు




సంగీత రంగంలో ప్రతిష్ఠాత్మకంగా భావించే 66వ గ్రామీ అవార్డుల ప్రదానోత్సవం ఆదివారం రాత్రి అట్టహాసంగా జరిగింది. అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రపంచ దేశాలకు చెందిన సినీ ప్రముఖులు తమ పాటలతో సందడి చేశారు. అంతర్జాతీయ వేదికపై జరిగిన ఈ వేడుకలో భారతీయ సంగీత కళాకారులు శంకర్ మహదేవన్ , జాకిర్ హుస్సేన్ విజయకేతనం ఎగురవేశారు. 'శక్తి' పేరుతో ఈ టీమ్ కంపోజ్ చేసిన 'దిస్ మూమెంట్' ఉత్తమ గ్లోబల్ మ్యూజిక్ ఆల్బమ్ అవార్డును సొంతం చేసుకుంది. జాన్ మెక్‌లాఫ్లిన్ (గిటార్), జాకిర్ హుస్సేన్ (తబలా), శంకర్ మహదేవన్(సింగర్), గణెశిశ్ రాజగోపాలన్ (వయోలిన్) ఇలా ప్రతిభ గల ఎనిమిది మంది 'శక్తి' బ్యాండ్ పేరుతో ఈ ఆల్బమ్ కంపోజ్ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది పోటీని ఎదుర్కొని 'శక్తి' టీమ్ విజేతగా నిలిచింది. వీరికి అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుతున్నాయి. అలాగే మిడ్ నైట్స్ ఆల్బమ్‌కు గానూ టేలర్ స్విఫ్ట్ ఆల్బమ్ ఆఫ్ ది ఈయర్ పురస్కారం అందుకున్నారు. శంకర్ మహదేవన్ మాట్లాడుతూ 'ప్రతి విషయంలో నాకు ఎంతో ప్రోత్సాహం అందించిన నా భార్యకు ఈ అవార్డును అంకితం చేస్తున్నాను. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నా' అని తెలిపారు.

గ్రామీ – 2024 విజేతలు..

ఉత్తమ ర్యాప్ ఆల్బమ్ – మైఖేల్ (కిల్లర్ మైక్)
ఉత్తమ ఆఫ్రికన్ సంగీత ప్రదర్శన – టైలా (వాటర్)
ఉత్తమ రాక్ సాంగ్, ప్రదర్శన – బాయ్‌జెనియస్ (నాట్ స్టాం÷–రగ్ ఎనఫ్)
ఉత్తమ రాక్ ఆల్బమ్ – పారామోర్ (దిస్ ఇజ్ వై)
ఉత్తమ కామెడీ ఆల్బమ్ – దేవ్ చాపెల్ ( వాట్స్ ఇన్ ఏ నేమ్)
ఉత్తమ కంట్రీ సాంగ్, సోలో ప్రదర్శన – క్రిస్ స్టేప్లెటన్ (వైట్ హార్స్)
మ్యూజిక్ వీడియో – జోనథన్ ÷–లకైడ్ ఎమ్ కూపర్ (ఐయామ్ ఓన్లీ స్లీపింగ్)
గ్లోబల్ మ్యూజిక్ ప్రదర్శన – జాకిర్ హుస్సేన్, బెలా ఫెక్ (పష్టో)
గ్లోబల్ మ్యూజిక్ ఆల్బమ్ – శక్తి (దిస్ మూమెంట్)
ఉత్తమ క్లాసికల్ సోలో వోకల్ ఆల్బమ్ – జూలియా బూల్లక్, సోలోయిస్ట్ (వాకింగ్ ఇన్ ద డార్క్)

# బ్యాచ్‌లర్ పార్టీ ఇచ్చుకున్న రకుల్



తన అందం, అభినయంతో టాలీవుడ్‌తోపాటు బాలీవుడ్‌లో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న భామల్లో టాప్‌లో ఉంటుంది రకుల్ ప్రీత్ సింగ్. టాలీవుడ్‌లో అగ్రహీరోలతో నటించిన ఈ ఢిల్లీ భామ ప్రస్తుతం తన దృష్టిని అంతా బాలీవుడ్‌పైనే పెట్టింది. అయితే ఈ భామ త్వరలో పెళ్లి పీటలు ఎక్కనున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ నటుడు జాకీ భగ్నానీతో రకుల్ ఈ నెల 21న గోవాలో పెళ్లి చేసుకోబోతుంది. ఈ క్రమంలో రకుల్ ప్రీత్ సింగ్ తన స్నేహితులకు బ్యాచిలర్ పార్టీ ఇచ్చింది.థాయ్ లాండ్ వేడుకగా ఈ బ్యాచిలర్ పార్టీ జరుగగా.. ఈ పార్టీకి టాలీవుడ్ హీరోయిన్స్ ప్రగ్యా జైస్వాల్, సీరత్ కపూర్, మంచు లక్ష్మి తదితరులు హాజరయ్యారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఫిబ్రవరి 21న గోవాలోని ఓ రిసార్ట్‌లో కుటుంబసభ్యులు, స్నేహితులు, సన్నిహితుల సమక్షంలో రకుల్ పెళ్లి గ్రాండ్‌గా జరుగనుంది. ఇదిలావుంటే.. రకుల్ ప్రస్తుతం హిందీలో మేరీ పత్నీ కా రీమేక్‌లో నటిస్తోంది. ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది. మరోవైపు తమిళంలో తెరకెక్కుతున్న ఇండియన్ 2 సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తోంది. రకుల్ తెలుగులో చివరగా 2021లో వచ్చిన కొండపొలంలో నటించింది. ఆ తర్వాత హిందీపైనే ఎక్కువ ఫోకస్ పెట్టింది.

# వామ్మో ఇలా రెచ్చిపోయిందేంటి

## అందాల పొలిమేర తెంచేసిందిగా..!



ఇండస్ట్రీకి హీరోయిన్లు వచ్చినపుడు వాళ్ల మొదటి సినిమా ఎలా చేస్తే అదే ఇమేజ్ బలంగా పడిపోతుంది. అందులో పద్దతిగా కనిపిస్తే.. ఆ అమ్మడు అలాంటి కారెక్టర్స్ మాత్రమే చేస్తుందేమో అనుకుంటారు. అలా కాకుండా ఫస్ట్ సినిమాలో రెచ్చిపోతే అలాంటి గ్లామర్ ఇమేజ్ వచ్చేస్తుంది. కానీ కొందరు హీరోయిన్లు మాత్రం సినిమాలో చాలా పద్దతిగా కనిపించి.. బయట మాత్రం నెక్ట్స్ లెవల్‌లో రెచ్చిపోతుంటారు. ఇప్పుడు ఓ హీరోయిన్‌ను చూస్తుంటే ఇదే అనిపిస్తుంది. ఆమెవరో కాదు.. కామాక్షి భాస్కర్ల. ఈ పేరు విన్న వాళు చాలా తక్కువ మంది మాత్రమే ఉంటారు. మా ఊరి పొలిమేర హీరోయిన్ అంటే బాగా గుర్తు పడతారు కామాక్షిని. నిజానికి ఈమె డాక్టర్.. ఆ తర్వాత యాక్టర్ అయింది.ప్రియురాలు సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అయింది కామాక్షి. అయితే ఆ సినిమా వచ్చినట్లు కూడా ఎవరికి తెలియదు. కామాక్షి భాస్కర్ల చైనాలో ఎంబీబీఎస్ చేసి అపోలో హాస్పిటల్‌లో కొంతకాలం డాక్టర్‌గా పని చేసింది. ఆ తర్వాత మోడల్ రంగంలో అడుగుపెట్టి 2018 ఏడాదికి గాను మిస్ తెలంగాణగా ఎంపికైంది. 2018 మిస్ ఇండియా పోటీల్లో పాల్గొని ఫైనల్స్ వరకు చేరుకుంది. వృత్తి రీత్యా డాక్టర్ అయిన కామాక్షి భాస్కర్ల.. హీరోయిన్‌గా మారి వచ్చిన ప్రతీ ఛాన్సును యూజ్ చేసుకుంటుంది. ఈ క్రమంలోనే ఈమె నటించిన విరూపాక్ష, పొలిమేర 2, మంగళవారం లాంటి చిత్రాలు విజయాన్ని అందుకున్నాయి.ఇప్పటి వరకు చాలా పద్ధతిగా కనిపించిన కామాక్షి.. ఫస్ట్ టైమ్ ఓ రేంజ్‌లో రెచ్చిపోయింది. ఈమె ఫోజులు చూసి సోషల్ మీడియా షేక్ అయిపోతుంది. కామాక్షి ఇచ్చిన ఫోజులు చూసి వామ్మో ఈ భామ ఏంటి అంతగా రెచ్చిపోయింది అనుకుంటున్నారు. కామాక్షి భాస్కర్ల ఫోజులు చూసి కుర్రాళ్ళకి కంటిమీద కునుకు కూడా రావట్లేదు. తాజాగా బికినీకి తక్కువ కాని డ్రెస్‌లో రెచ్చిపోయింది కామాక్షి. ఈమె ఫోటోలు బాగా ట్రెండ్ అవుతున్నాయి. పొలిమేరలో పక్కా పల్లెటూరి అమ్మాయిగా కనిపించిన ఈ బ్యూటీ.. ఇప్పుడు ఇచ్చిన పోజులు చూసి గ్లామర్ ఛాన్సులు కూడా వస్తాయనడంలో సందేహం లేదు. చూడాలిక.. !

# సుహాస్ కెరీర్‌కు డేంజర్ బెల్స్ మోగుతున్నాయా..?

అదేంటి అంత మాట అంటున్నారు.. మనోడు నటించిన సినిమాలన్నీ బాగానే ఆడుతున్నాయి కదా.. పైగా బాక్సాఫీస్ దగ్గర కూడా కాసుల వర్షం కురిపిస్తున్నాయి.. రెట్టింపు లాభాలు తీసుకొస్తున్నాయి.. అన్నింటికీ మించి చేతిలో అరడజన్ సినిమాలు ఉన్నాయి.. ఇంకేంటి.. ఇలాంటి టైమ్‌లో ఇంకా డేంజర్ బెల్స్ ఏంటి అనుకుంటున్నారు కదా..? వినడానికి కాస్త విచిత్రంగా అనిపించినా కూడా ఇదే నిజం. సుహాస్ ఏం చేసినా టైమ్ బాగానే ఉంది కాబట్టి ఏం కనిపించడం లేదు కానీ కథల విషయంలో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా అసలు సినిమా అప్పుడు కనిపించడం ఖాయం. బేసిక్‌గా సుహాస్ హీరో కాదు.. చిన్న చిన్న కారెక్టర్లు చేసుకుంటూ హీరోగా మారాడు.. ప్రమోషన్ వచ్చిన తర్వాత కూడా మధ్యలో కొన్ని విలన్ కారెక్టర్లతో పాటు కమెడియన్‌గానూ నటించాడు సుహాస్.అలాంటి సమయంలోనే మూడేళ్ల కింద కరోనా సమయంలో కలర్ ఫోటో సినిమా చేశాడు. ఈ సినిమా ఓటీటీలో వచ్చింది కాబట్టి హాయిగా చూసేశారు ఆడియన్స్. ఆ తర్వాత రెండేళ్లు గ్యాప్ తీసుకుని రైటర్ పద్మభూషణ్ చేశాడు. అది కూడా బాగానే ఆడింది. అందులో కలర్ ఫోటో ఎమోషనల్ సినిమా అయితే.. రైటర్ పద్మభూషణ్ ఎంటర్‌టైనర్. తాజాగా విడుదలైన అంబాజీపేట మ్యారేజీ బ్యాండ్ సినిమా కూడా ఎమోషనల్ సినిమానే. కొత్త దర్శకుడు దుశ్యంత్ కటికనేని తెరకెక్కించిన ఈ సినిమాను గీతా ఆర్ట్స్ 2 నిర్మించడంతో అంచనాలు బాగానే ఉన్నాయి. దానికి తగ్గట్టుగానే ప్రీమియర్స్ నుంచే సినిమాకు టాక్ బాగానే వచ్చింది. మొదటి రోజు 2.5 కోట్ల వరకు గ్రాస్ కూడా వసూలు చేసింది ఈ చిత్రం. అయితే ఈ సినిమాకు ప్రశంసలు ఎంతగా వస్తున్నాయో.. విమర్శలు కూడా అంతే వస్తున్నాయి.ఎందుకంటే సుహాస్ కథల విషయంలో కాస్త జాగ్రత్తగా ఉండాలని.. అన్నీ ఒకే తరహా కథలు చేస్తుంటే సుహాస్ కెరీర్ డేంజర్ జోన్‌లోకి వెళ్లడం ఖాయం అంటున్నారు ఆయన్ను అభిమానించే వాళ్లు.

# దళపతి విజయ్ చివరి సినిమా ఇదేనా..?



కోలీవుడ్ స్టార్ హీరో ఇళయ దళపతి విజయ్ రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. రీసెంట్‌గా 'తమిళ వెట్రి కళగం' అంటూ పార్టీ పేరు కూడా అనౌన్స్ చేశాడు. అయితే ఈ పార్టీ 2024 ఎన్నికలలో పోటీ చేయబోవడం లేదని అలాగే ఏ పార్టీకి మద్దతు ఇవ్వట్లేదని విజయ్ తెలిపాడు. జనరల్, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మీటింగ్ కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఇక తన చివరి సినిమా కూడా దళపతి 69 అని చెప్పాడు. ఆ తర్వాత పూర్తిగా రాజకీయాలపైనే దృష్టి పెడుతున్నట్లు చెప్పి ఫ్యాన్స్‌కు బిగ్ షాక్ ఇచ్చాడు.అయితే అలా అనౌన్స్ చేశాడో లేదో విజయ్ తర్వాత ఆ ప్లేస్‌ను ఎవరు భర్తీ చేస్తారంటూ అభిమానులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు విజయ్ సినిమాలు మానేయడం తమిళ సినిమా బిజినెస్‌కు బాగా దెబ్బపడుతుందని.. ఆయన ఫ్లాప్ సినిమాలు సైతం ఇక్కడ మంచి బిజినెస్‌ను చేస్తాయని మాట్లాడుకుంటున్నారు.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, **RNI Title Code: TELTEL12270**, Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com